జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 316 విశాఖపట్నం గురువారం 13 జులై 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# ఆర్ 5 లో ఇళ్ల నిర్మాణం

## అసైన్డ్, లంక భూములపై శాశ్వత హక్కులు

## వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం అమలుకు జగన్ కేబినెట్ ఆమోదముద్ర



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం అమలుకు జగన్ కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. ఏపీ సీఆర్డీఏ లోని ఆర్ 5 జోన్ 47 వేల ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్మాణాలకు ఈ నెల 20న జగన్ భూమి పూజ చేయనున్నారు. . ఇక అసైన్డ్, లంక భూములపై హక్కులు కల్పించేలా ఆమోదం తెలిపింది మంత్రి మండలి.. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం మూడున్నర గంటలకు పైగా కొనసాగింది.. మొత్తం 55 అంశాలకు ఆమోద ముద్ర వేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆధ్వర్యంలో జరిగిన కేబినెట్ భేటీలో కీలక అంశాలకు అమోదం తెలిపారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగల్ ఇచ్చింది. సీఆర్డీఏ పరిధిలోని ఆర్5 జోన్‌లో 47 వేల ఇళ్ల నిర్మాణాలకు ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం జిల్లా భావనపాడు – మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ.3,880 కోట్లు రుణాన్ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు మంత్రివర్గం ఆవెూదించింది. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు అసైన్డ్, లంక భూములకు పట్టాల పంపిణీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.

**కేబినెట్ ఆమోదించిన మరికొన్ని అంశాలు..**

భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూమి, లంక భూముల కేటాయింపునకు ఆమోదం. అన్నమయ్య జిల్లా వేంపల్లి వద్ద జిందాల్ న్యూ ఎనర్జీకి 1500 మెగావాట్ల పంపెడ్ స్టోరేజీ ప్రాజెక్టుకి ఆవెూదం. టిడ్కో కాలనీల్లోని 260 ఎకరాలను విక్రయించడంతో పాటు హడ్కో నుంచి రూ.750 కోట్లు రుణంగా తీసుకునే ప్రతిపాదనకు అనుమతి. గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.454 కోట్ల పరిహారం ప్యాకేజీ మంజూరుకు ఆమోదం తెలిపింది. జూలై నెలలో చేపట్టే సంక్షేమ పథకాల అమలుకు ఆమోదం. ఈ నెల 18 జగనన్న తోడు, 21న నేతన్న నేస్తం పథకాల అమలుకు ఆమోదం. సున్నా వడ్డీ కింద రూ.1,350 కోట్లు, జగనన్న విదేశీ విద్య, తదితర పథకాల అమలుకు లబ్ధిదారులకు ఆర్థిక సాయం. భూమిలేని నిరుపేదలకు అసైన్డ్ భూమిపై ఆంక్షలు తొలగిస్తూ కేబినెట్ ఆవెూదం తెలిపింది. 54వేల ఎకరాల అసైన్డ్ భూములు, 9,062 ఎకరాల లంక భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ కేబినెట్ ఆమోదం. 20 ఏళ్లుగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం. 1700 రెవెన్యూ గ్రామాల్లో 1050 ఎకరాల భూమిని స్మశాన వాటికలకు కేటాయింపు. ల్యాండ్ పర్చేస్ స్కీమ్ కింద ఉన్న భూమికి రిజిస్ట్రేషన్ ఛార్జీలను మినహాయిస్తూ నిర్ణయం. 22ఏ లో ఉన్న ఇనాం భూముల విషయంలోనూ హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం. విశ్వవిద్యాలయాల్లో బోధనా సిబ్బందికి ఉద్యోగ విరమణ వయసు 63 నుంచి 65 ఏళ్లకు పెంపు. ఏపీలోని 5 కొత్త మెడికల్ కళాశాలల్లో 706 పోస్టులు, బోధన కోసం 480 పోస్టుల భర్తీకి ఆమోదం. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేక ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు.. పోస్టుల భర్తీకి నిర్ణయం. ప్రభుత్వ పరిధిలోని దేవాలయాల్లో అర్చకులకు ఉద్యోగ విరమణ లేకుండా చట్ట సవరణకు ఆమోదం. కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టర్ పోస్టుల భర్తీకి నిర్ణయం. విశాఖలో భూముల కుంభకోణంపై సీట్ నివేదికకు ఆమోదం. మరోమారు ఈ వ్యవహారంపై విచారణకు అనుమతి.

# యమునకు పోటెత్తిన వరద..

## చరిత్రలోనే ఆల్‌టైమ్ రికార్డు



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: : యమునా నది మహోగ్రరూపం దాల్చింది. గత కొద్ది రోజులుగా ఉత్తరాది రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో నదిలో వరద ఉధృతి చరిత్రలోనే ఎన్నడూ లేని స్థాయికి చేరుకుంది. 1978 నాటి గరిష్ట వరద రికార్డును అధిగమించి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థించారు. ఎగువన ఉన్న హత్నీకుండ్ జలాశయం నుంచి నీటిని పెద్ద మొత్తంలో ఒకేసారి విడుదల చేయకుండా నియంత్రించాలని, తద్వారా వరద ప్రభావాన్ని తగ్గించాలని కేంద్ర జల సంఘాన్ని కోరారు. మరోవైపు వరద ప్రభావిత ప్రాంతాల్లో అటు ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన మంత్రులతో పాటు బీజేపీ ఎంపీ గౌతమ్ గంభీర్ కూడా పర్యటించారు. ఇళ్లు, మార్కెట్లలోకి నీరు చేసి తీవ్ర అవస్థ పడుతున్న ప్రజలను పరామర్శించారు. అధికారుల సహాయచర్యలను పర్యవేక్షించారు. మరోవైపు ఎర్రకోటకు వెనుకవైపున ఉన్న లోహపు వంతెనపై రాకపోకలను ప్రభుత్వం ఇప్పటికే మూసేసింది. వరద ప్రవాహం వంతెన కింది భాగాన్ని తాకుతూ వెళ్తోంది. మరింత పెరిగితే వంతెనకు సైతం ముప్పు పొంచి ఉంది.

**ఆల్ టైమ్ రికార్డ్ వరద**

యమునా నదిలో వరద తీవ్రత 205.33 మీటర్లు దాటితే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. రెండ్రోజుల క్రితమే ఈ మార్కును దాటి ప్రవహిస్తున్న యమునా నది బుధవారం మధ్యాహ్నానికి చరిత్రలోనే ఎన్నడూ లేనంత గరిష్టస్థాయికి చేరింది. ఇప్పటి వరకు 1978లో నమోదైన గరిష్ట వరద నీటి మట్టం 207.49 మీటర్లు కాగా బుధవారం మధ్యాహ్నం 207.72 మీటర్ల గరిష్ట నీటిమట్టం నమోదైంది. 2013లో కేదార్‌నాథ్ జలప్రళయం సమయంలో వరద తీవ్రత 207 మీటర్లు దాటినప్పటికీ, గరిష్ట రికార్డును అధిగమించలేదు. కానీ ఈసారి గత రెండ్రోజులుగా ఢిల్లీలో వర్షాలు లేనప్పటికీ ఎగువన కురిసిన వర్షాలకు తోడు హత్నీకుండ్ జలాశయం నుంచి ఒక్కసారిగా నీటిని విడుదల చేయడం కారణంగా ఈ పరిస్థితి సంభవించింది. యమునా నదిలో నీటి మట్టాన్ని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) ఎప్పటికప్పుడు అంచనా వేస్తోంది.

# చంద్రయాన్-3 ప్రయోగంలో స్వల్ప మార్పులు

## 14న ఖరారైన ముహూర్తం



సూళ్లూరుపేట :ప్రజాపాలన ప్రతినిధి: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చంద్రయాన్-3లో కొన్ని మార్పులు చేసింది. ఇస్రో ఈ నెల 14న ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రెండు జాబిల్లి యాత్రలు ముగిశాయి. అవి సాంకేతికంగా ఫెయిల్యూర్ అయినప్పటికీ పరిశోధనలో విజయం సాధించాయి. ఈ సారి చంద్రయాన్-3 సాంకేతికంగానూ సక్సెస్ సాధించాలన్న లక్ష్యంతో ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని చంద్రయాన్‌ను రూపొందించారు. గతంలో జరిగిన జాబిల్లి యాత్రలను ఒక్కసారి పరిశీలిస్తే... 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్‌వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1 ప్రయోగించారు. 1380 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అదే ఏడాది నవంబర్ 14న చంద్రునిపై దిగి పరిశోధనలు చేయాల్సి ఉంది. అప్పట్లో ఈ ఉపగ్రహంలో ఆర్బిటర్‌తోపాటు మూన్ ఇంపాక్ట్ ప్రోబోను అమర్చి పంపించారు.



# అమర్‌నాథ్ యాత్రలో మరో ఐదుగురు మృతి..

**మొత్తం 19 మంది శివైక్యం**

అమర్‌నాథ్ యాత్రలో విషాదం చోటుచేసు కుంది. గడిచిన 24గంటల వ్యవ ధిలో గుండె పోటుతో ఐదుగురు యాత్రికులు మృతిచెందినట్టు అధికారులు వెల్లడించారు. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో జరిగే ఈ యాత్రకు వెళ్లిన వారిలో ఈ ఏడాది మృతి చెందిన వారి సంఖ్య 19కి చేరినట్లు తెలిపారు. తాజా మృతుల్లో అనంతనాగ్ జిల్లాలోని పెహల్గాం మార్గంలో ముగ్గురు, గాందర్‌బల్ జిల్లా బల్తాల్ మార్గంలో ఇద్దరు ఉన్నట్టు అధికారులు తెలిపారు. మృతులలో నలుగురిని యూపీ, మధ్య ప్రదేశ్ వాసులుగా గుర్తిం చారు. మరొక వ్యక్తి వివరాలను గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఇటీవల అమర్‌నాథ్ యాత్ర విధులకు వెళ్లిన ఓ ఐటీబీపీ అధికారి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అమర్‌నాథ్ యాత్రికులు, విధులకు వెళ్లిన భద్రతా సిబ్బంది మరణానికి కారణం అక్కడి అసాధారణ పరిస్థితులే అని అధికారులు చెబుతున్నారు.

# ఏపీ పీఆర్సీ ఛైర్మన్‌గా మన్మోహన్‌సింగ్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ మన్మోహన్‌సింగ్‌ను నియమించింది. ఏడాదిలోగా పీఆర్‌సీ కమిషన్ వివిధ అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. వివిధ ప్రభుత్వ శాఖలు, కేటగిరీలకు చెందిన ఉద్యోగులందరి వివరాలు, వారికి సంబంధించిన అంశాలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులు, కరవు భత్యంపై అధ్యయనం చేసిన తర్వాత సిఫార్సులు చేయాలని ప్రభుత్వం సూచించింది.

జై భీమ్

మీరెంతో మీకంత - మేమెంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా?

శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## పంచాయతీ నిధులు ఇప్పించమని వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ గుడాల శ్రీలత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బర్రె రాజేశ్వరరావు అధ్యక్షతన జగపతినగరం-4 సచివాలయానికి సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలతారాంబాబు తన చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు పలు ధృవపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె జగపతినగరం పంచాయతీలో పేరుకుపోయిన పలు రకాల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ రాజేశ్వరరావుకి అందచేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోనే ఘన చరిత్ర ఉన్న జగపతినగరం మేజర్ పంచాయతీలో పలు రకాల సమస్యలు ఉన్నాయని,కానీ వాటిని పరిష్కరించే దిశగా తాము నిర్విరామంగా కృషి చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకి కేటాయించిన నిధులు మళ్లించి తమ ఆశయాలకు తూట్లు పొడిచి అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని,ఇచ్చిన స్థలాల్లో గృహ నిర్మాణాలు చేపట్టే దిశగా కృషి చేయలేదని ఆమె అసహనం వ్యక్తం చేసారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు వెనక్కి ఇచ్చి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని సీఎం జగన్మోహన్రెడ్డికి విజ్ఞప్తి చేసారు. గ్రామంలో మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సంతృప్తిగా జరగడం లేదని అధికారులు దృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,ఎంపీటీసీ సభ్యుడు కాళ్ళ దొంగబాబు,వార్డ్ సభ్యులు కురుమల్ల చిన్ని,ఆళ్ల శ్రీమన్నారాయణ,పంచాయతీ కార్యదర్శి రమేషుబాబు,ధనుంజయరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## హైకోర్టు సంచలన తీర్పుతో రాయలసీమ వర్సిటీలో ముగ్గురు తొలగింపు




కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని యూనివర్సిటీలల అక్రమంగా నియమితులైన ప్రొఫెసర్లను తొలగించాలని మంగళవారం హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ మేరకు రాయలసీమ యూనివర్సిటీలోని కోర్టు కేసు పరిధిలో ఉన్న రిజిస్ట్రార్ సుందరానంద పుచ్చ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్ డీన్ విశ్వనాథరెడ్డి , రీసెర్చ్ ఇంచార్జ్ భరత్ కుమార్ ల ఉన్నత పదవుల నుంచి తొలగిస్తూ రాయలసీమ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఆనంద్ రావు ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీశైలం జలాశయంలో 120 టీఎంసీల నీటి చౌర్యం




నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి:కృష్ణా, తుంగభద్ర నదులు ద్వారా శ్రీశైలం జలాశయంలో చేరిన నీటిలోని 120 టీఎంసీలు చౌర్యానికి గురైందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఆ నీటి దొంగలను కనిపెట్టాలని కోరుతూ మంగళవారం సమితి సభ్యులతో కలిసి ఎస్పీ రఘువీర్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.. నీటి కేటాయింపులకు అదనంగా వరద చేరిన సమయాల్లో జలాశయంలో కనీస నీటిమట్టమైన 854 అడుగులపైన 60 టీఎంసీల క్యారీ ఓవర్ రిజర్వుగా నిల్వ ఉంచాలని చట్టం ఉందన్నారు. రాబోయే నీటి సంవత్సరంలో వర్షాలు ఆలస్యమైనా, వరద తక్కువగా వచ్చినా తాగునీటి అవసరాలకు, వ్యవసాయ పనులకు ఇబ్బంది లేకుండా ఈ చట్టం తెచ్చారని చెప్పారు. దీని ప్రకారం 2023 మే 31 నాటికి శ్రీశైలం జలాశయంలో 873 అడుగుల స్థాయిలో సుమారు 150 టీఎంసీల నీరు నిల్వ ఉండాలని గుర్తు చేశారు. కాని 808 అడుగుల స్థాయిలో 34 టీఎంసీల నీరు మాత్రమే ఉందన్నారు. చట్టం ప్రకారం ఉండాల్సిన నీటిలో 120 టీఎంసీల మేర చోరీకి గురైందంటూ ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. పోలీసుశాఖ ఆ దొంగలను కనిపెట్టి, నీటి చౌర్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వైఎన్రెడ్డి, వెంకటేశ్వరనాయుడు, భాస్కర్రెడ్డి, సుధాకర్రెడ్డి పాల్గొన్నారు. ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్నారు.

# కూరగాయ రైతుల నిలువు దోపిడీ.. ఎమ్మిగనూరు మార్కెట్లో అక్రమ వసూలు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి:మట్టి మనిషి కష్టాన్ని దళారులు సొమ్ముచేసుకుంటున్నారు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్కు తీసుకెళ్తే కమీషన్ల, జకాయతీ, దింపే కూలీల పేరిట పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఎమ్మిగనూరు హోల్సేల్ కూరగాయల మార్కెట్లో నెలకు రూ.కోటికిపైగానే వ్యాపారం సాగుతోంది. ఈ లెక్కన ఏడాది పొడవునా రూ.అర కోటిపైగానే రైతుల నుంచి దండుకుంటున్నారు. అందులో కొంత మొత్తం అధికార పార్టీ నేతల జేబుల్లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అందుకే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

**40 మంది బడా వ్యాపారులు**

ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులోని హోల్సేల్ కూరగాయల మార్కెట్కు ఆదోని, ఎమ్మిగనూరు, ఆస్పరి, పెద్దకడబూరు, మంత్రాలయం, గూడూరు, పత్తికొండ,సి.బెళగల్, గోనెగండ్ల మండలాలకు చెందిన చెందిన రైతులు కూరగాయలు అమ్మకానికి తీసుకొస్తుంటారు. ఆయా మండలాల్లో సుమారు 1,500 హెక్టార్లకుపైగానే బెండ, కాకర, చౌళకాయ, వంకాయ, పచ్చిమిర్చి తదితర కూరగాయలు సాగు చేస్తుంటారు. జిల్లాల్లో అత్యధికంగా ఎమ్మిగనూరు మార్కెట్కు సరకులు తెస్తారు. ఈ మార్కెట్లో 40 మందిపైగానే హోల్సేల్ వ్యాపారులున్నారు.

**నెలకు రూ. కోటి పైగానే వ్యాపారం**

మార్కెట్లో నిత్యం రూ. 20–రూ. 30 లక్షల వరకు పంట ఉత్పత్తులు విక్రయిస్తుంటారు. రైతులు ఇక్కడికి సరకు తీసుకొస్తే వ్యాపారులు వందకు రూ. 2 కమీషన్ తీసుకోవాలి. కానీ వందకు రూ. 10 నుంచి రూ. 15 వరకు తీసుకుంటున్నారు. నిత్యం వచ్చే రైతుల వద్ద రూ. 10, ఎప్పుడో ఒకసారి కూరగాయలు తెచ్చేవారి నుంచి రూ. 15 వరకు వసూలు చేస్తున్నారు. జకాయతీ రోజువారీ మార్కెట్లో వసూలు చేయాలి.. కానీ ఇక్కడ గంప, సంచికి రూ. 4 వసూలు చేస్తున్నారు. సంచులు దించడానికి కూలీ రూ. 4 తీసుకుంటున్నారు. ఎవరి కోసం యూజర్ ఛార్జీలు

యూజర్ ఛార్జి పేరుతో మార్కెట్ కమిటీ సభ్యులు ఒక్కొక్క అంగడికి రూ. 300 చొప్పున వసూలు చేస్తారు. ఇక చిన్న వ్యాపారుల వద్ద రూ. 30 నుంచి రూ. 100 వరకు వసూళ్లు చేసినా రసీదు ఇవ్వకుండా వదిలేస్తారు. పేరుకే అధికారులు.. ఇక్కడ తెర వెనుక ఒక ప్రజాప్రతినిధి బంధువు హస్తం ఉందనే ఆరోపణలున్నాయి. ఏడాదికి కనీసం మార్కెట్ యూజర్ ఛార్జిల కింద రూ. 50 లక్షలకుపైగానే ఆదాయం లభిస్తోంది.

**11 సంచులు తీసుకొచ్చా..: లక్ష్మన్న, పెద్దపెండేకల్లు, ఆదోని**

నాకు 11 ఎకరాల పొలం ఉంది. ఎకరంలో వంకాయ సాగు చేశా. నారు, మందులు, ఇతర ఖర్చుల కింద రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టా. ఎమ్మిగనూరు మార్కెట్కు 11 సంచులు తీసుకొచ్చా. ఊరి నుంచి తెచ్చేందుకు సంచికి రూ. 20 ఖర్చవుతోంది. మార్కెట్లో సరకు దించే కూలీ రూ. 4, జకాయతీ రూ. 4, అమ్మినందుకు నూటికి రూ. 10 కమీషన్ తీసుకున్నారు. ఒక సంచి రూ. 220 చొప్పున విక్రయిస్తే రూ. 2,550 వచ్చాయి. వీటిలో రూ. 460 ఖర్చులకే పోయింది. ఎంతో కష్టపడి పండిస్తే.. మార్కెట్లో శ్రమను దోపిడీ చేస్తున్నారు.

## మూడో జత..మిగలని వస్త్రం ముక్క

**ఏకరూప దుస్తులకు విద్యార్థుల అవస్థ**



ఆళ్లగడ్డ ప్రజాపాలన ప్రతినిధి:జగనన్న విద్యా కానుకలో భాగంగా ప్రతి విద్యార్థికి మూడు జతల దుస్తులు ఇవ్వాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇస్తున్న వస్త్రం సరిపోకపోవడంతో విద్యార్థులు రెండు జతలతో సరిపెట్టుకుంటున్నారు.ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంకాగానే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతి పాఠశాలకు వస్త్రం సరఫరా చేస్తోంది. విద్యార్థులు దర్జీ వద్దకు వెళ్లి కుట్టించుకోవాల్సి ఉంటుంది.. ఒక్కో విద్యార్థికి రూ. 40 కుట్టుకూలిని ప్రభుత్వం ఇస్తోంది.. మూడు జతలకు సరిపోయేంత ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా దర్జీ వద్దకు వెళ్తే రెండు జతలకే సరిపోతోందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిక్కరు, చొక్కాకు 20 సెం.మీ చొప్పున పొడవుంటే మూడు జతలకు ,ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు కనీసం 40 సెం.మీ. చొప్పున పొడవుంటే మూడు జతలకు సరిపోతుందని దర్జీలు చెబుతున్నారు. విద్యార్థినుల మూడు జతలు కుట్టాలంటే పైజమాకు కనీసం మరో మీటరు, షర్టుకు 30 సెం.మీ పొడవు ఎక్కువ ఉండాలంటున్నారు.‘‘అర్చన, అర్షిత కవలలు. ఆళ్లగడ్డ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నారు. పాఠశాలలో ఇచ్చిన వస్త్రాన్ని తీసుకొని దర్జీ వద్దకు వెళ్లారు. మూడు జతలు కుట్టమని కోరగా అందుకు వస్త్రం సరిపోదని ఆయన చెప్పడంతో రెండు జతలే కుట్టించుకున్నారు.’’నరసింహ ఆళ్లగడ్డ పట్టణంలో ఒకటో తరగతి చదువుతున్నాడు. మూడు జతలు కుట్టమని దర్జీని కోరగా అందుకు వస్త్రం సరిపోదు.. రెండు జతలైతే సరిగా కుట్టగలమని దర్జీ చెప్పడంతో నిరాశతో వెనుదిరిగారు.

## జీవితంపై విరక్తితో ఆత్మహత్య



జూపాడుబంగ్లా ప్రజాపాలన ప్రతినిధి:భార్య మృతి చెందిందన్న బాధతో జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని బన్నూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వేణు (32)కు ఐదేళ్ల కిందట వివాహమైంది. పెళ్లయిన ఆరు నెలలకే భార్య మృతి చెందింది. ఆ బాధలో మద్యానికి బానిసైన వేణు జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని బలవన్మరణం చెందారు. మంగళవారం ఉదయం ఎంతకూ తలుపు తియ్యకపోవడంతో కుటుంబ సభ్యులు కిటికీలోంచి చూడగా ఫ్యానుకు వేళాడుతూ కనిపించాడు. తలుపులు తీసుకుని వెళ్లి చూసే సరికి మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. తండ్రి ఆంజనేయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

## సిపియం పార్టీ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 14వ తేదీ నందికొట్కూరు జై కిసాన్ పార్క్ లో నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతులను పార్టీ సభ్యులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు పిలుపునిచ్చారు .బుధవారం నందికొట్కూరు సిపిఎం కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం సిపిఎం నాయకులు పి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నాయని వారి ఆరోపించారు. ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్ని పూర్తిగా అమలు చేయడం లేదని వారు ఆరోపించారు, రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, చదువుకున్న నిరుద్యోగులు 20 శాతానికి పెరిగిపోయారు వారి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల నిరుద్యోగ యువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వారు ఆరోపించారు ,ప్రభుత్వ రంగాలను ప్రైవేటుకను చేసి దళితుల రిలేషన్లను లేకుండా చేస్తున్నారని వారు ఆరోపించారు, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టకూడదారులకు అనుగుణంగా మార్పు చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, గ్రామ సేవకులు సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు, కార్మిక ,కర్షక సమస్యలను ఈ శిక్షణ తరగతుల్లో చర్చించడం జరుగుతుందని ఈ శిక్షణ తరగతులకు ఈనెల 14వ తేదీ ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు జై కిసాన్ పార్కులో నిర్వహించడం జరుగుతుందని పగిడాల నందికొట్కూరు మిడుతూరు జూపాడుబంగ్లా సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. , ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకులు పి ఫకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ ,టి ఓబులేష్, రామకృష్ణ ,మద్దిలేటి ,నాగన్న, గోపాల్, షేక్షావలి, బాలకృష్ణ ,శివరాముదు, రమణయ్య, సుజ్ఞానం తదితరులు పాల్గొన్నారు


## సబ్సిడీ టమాటకు పోటెత్తారు



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తున్న టమాట కోసం వినియోగదారులు పోటెత్తుతున్నారు. వెంకటరమణ కాలనీలోని అమీన్ అబ్బాస్‌నగర్ రైతుబజారులో వినియోగదారులు దాదాపు 50 మీటర్ల పొడవున వరుసలో నిలబడ్డారు. మార్కెటింగ్ శాఖ మంగళవారం కర్నూలు నగరంలోని మూడు రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కిలో రూ. 50 ప్రకారం టమాట పంపిణీ చేసింది. బయట మార్కెట్లో రూ. 120 నుంచి రూ. 140 వరకు అమ్మకాలు జరుగుతుండటంతో సబ్సిడీ టమాటకు డిమాండ్ పెరిగింది. ప్రభుత్వం వినియోగదారుల కోసం మదనపల్లి నుంచి తెప్పించి రైతు బజార్లలో రూ. 50కే కిలో పంపిణీ చేస్తుంది. మంగళవారం 6 టన్నుల టమాట పంపిణీ చేశారు. ప్రభుత్వం కిలోకు రూ. 63.09 సబ్సిడీ భరిస్తుండటం విశేషం. ఎక్కువ మంది వినియోగదారులకు ప్రయోజనం కలిగించాలనే లక్ష్యంతో ఒక్కొక్కరికి కిలో ప్రకారం పంపిణీ చేశారు. సి.క్యాంపు రైతుబజారులో టమాట పంపిణీని మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణ మూర్తి పర్యవేక్షించారు. అమీన్‌అబ్బాస్‌నగర్, కొత్తపేట రైతుబజార్లకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. సీ.క్యాంపు రైతుబజారులో ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, హార్టికల్చర్ కన్సల్టెంటు శివకుమార్, అమీన్ అబ్బాస్ నగర్ రైతుబజార్ ఎస్టేటు అధికారి కళ్యాణి ఆధ్వర్యంలో వినియోగదారులకు టమాట పంపిణీ చేశారు.

## ప్రజలకు చేరువైన జగనన్న సురక్ష: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను





జగ్గయ్యపేట జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి:మండలపరిధిలోని చిల్లకల్లు పంచాయతీ కార్యాలయం నందు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను,వారి తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు వేగవంతంగా తమ పనులను పూర్తి చేసుకునే వీలుందన్నారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా అవసరమైన పత్రాలను పొందవచ్చునన్నారు. గతంలో ధ్రువపత్రాలు పొందాలంటే కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని నేడు జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవసరమైన ధ్రువపత్రాలను ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను ప్రజల వద్దకే అందిచ్చారని అన్నారు. అనంతరం ప్రభుత్వం ద్వారా సమకూరిన తడి,పొడి చెత్తకు సంబంధించిన డస్ట్ బిన్లను గ్రామ ప్రజలకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మండవ శ్రీనివాస్ గౌడ్,మండల సచివాలయాల కన్వీనర్ దొంగల జానకిరామయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు శ్యామల, ఎమ్మార్వో,ఎండిఓ,ఎంఈఓ తదితర అధికారులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురక్ష క్యాంపులు సువర్ణ అధ్యాయం: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని తోట రావులపాడు గ్రామంలో జగనన్న సురక్ష క్యాంపుల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మొండిదోవ జగన్మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాలుగేళ్ల సంక్షేమ పాలనలో అర్హులందరికీ 100 శాతం సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో సుపరిపాలనలో సువర్ణ అధ్యాయం దిశగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలు చూడకుండా లంచాలు, వివక్ష లేకుండా కేవలం అర్హతే ప్రామాణికం గా రాష్ట్రంలోని 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డని తెలిపారు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలను కళ్లారా చూస్తున్న ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రబాబును నమ్మేది లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వై నాట్ 175 అంటూ జగన్ మోహన్ రెడ్డిని మనసారా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు




# ₹ 2,900 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**గురువారం, 13 జూలై 2023 | 11:30 గం.ల.కు | తారక రామ స్టేడియం, తిరుపతి**

---

నాయుడుపేట – తూర్పు కనుపూర్ సెక్షన్

(పొడవు: 35 కి.మీ., **NH-71** | వ్యయం: ₹ 1399 కోట్లు)

---

చిల్లకూరు క్రాస్ – కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ సెక్షన్ వయా తూర్పు కనుపూర్

(పొడవు: 36 కి.మీ., **NH-516 W** | వ్యయం: ₹ 909 కోట్లు)

---

తమ్మినపట్నం – నారికెళ్లపల్లె సెక్షన్ మరియు ఇపూరు నుండి కృష్ణపట్నం పోర్ట్ వరకు డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు పొడిగింపు

(పొడవు: 16 కి.మీ., **NH-516W & NH-67** | వ్యయం: ₹ 610 కోట్లు)

- కృష్ణపట్నం పోర్టుకు అంతరాయంలేని మరియు సురక్షితమైన అనుసంధానం
- నేషనల్ మాస్టర్ ప్లాన్ నోడ్లకు, ఇండస్ట్రియల్ నోడ్లకు మరియు నెల్లూరు SEZ కు వేగవంతమైన అనుసంధానం
- తిరుపతిలో గల శ్రీ బాలాజీ క్షేత్రము మరియు శ్రీ కాళహస్తిలో గల శివ క్షేత్రము వంటి ధార్మిక ప్రదేశములను సందర్శించే భక్తులకు మరింత సౌకర్యం
- నేలపట్టు పక్షి అభయారణ్యం మరియు శ్రీ హరికోటలోని షార్ వంటి పర్యాటక ప్రదేశములను అనుసంధానించడం ద్వారా పర్యాటక అభివృద్ధి
- పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన.

CBC 37107/15/0020/2324

---

## నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు

**వారి అమృత హస్తాల మీదుగా**

వీరి ఘనమైన సమక్షంలో

జనరల్ (డా.) వి.కె. సింగ్ (రిటైర్డ్)
కేంద్ర సహాయ మంత్రివర్యులు
రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు పౌర విమానయానం

దాడిశెట్టి రామలింగేశ్వర రావు
రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

పార్లమెంటు సభ్యులు

బీద మస్తాన్ రావు | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | మద్దిల గురుమూర్తి

www.morth.nic.in | www.facebook.com/MoRTHIndia | www.twitter.com/MoRTHIndia

FASTag
- Saving invaluable time of approx 40 crore hours per year • Saving fuel of approx 35 crore liters per year
- Ecological conservation by producing less carbondioxide of approx 10 lacs ton per year

*Use FASTag... and contribute to the nation...*

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 13, జులై 2023

# 'మోదీ భయం' తగ్గిపోతోందా?

ఒకప్పుడు నరేంద్రమోదీ ఉపన్యాసాలు జనాన్ని ఉర్రూతలూగించేవి. పార్లమెంట్‌లో మాట్లాడినా, బహిరంగ సభల్లో మాట్లాడినా ఆయన ఉపన్యాసాలకు జనం విపరీతమైన భావోద్వేగాలకు గురయ్యేవారు. గుజరాత్ ఎన్నికల్లో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున ఆయన సభలకు రావడం కోసం ఎదురు చూసేవారు. బీజేపీ జాతీయ అధ్యక్షులైనా, ఢిల్లీ నుంచి వచ్చిన ఏ బడా నేత అయినా గుజరాత్‌లో మోదీ ముందు దిగదుడుపే అన్నట్లుండేవారు. వారు సభలో మాట్లాడిన తర్వాతే మోదీ సభావేదికపై ప్రవేశించి జనం కరతాళ ధ్వనుల మధ్య రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేసేవారు. ఆయన మాట్లాడిన తర్వాత జనం మరెవరి ప్రసంగాలను వినకుండా ఇళ్లకు వెళ్లిపోయేవారు. ఇదే ప్రాభవాన్ని ఆయన జాతీయ రాజకీయాల్లో నిన్నమొన్నటి వరకూ ప్రదర్శించారు. లాల్ కృష్ణ ఆడ్వాణీ రథయాత్ర ద్వారా బీజేపీ ప్రజా బలాన్ని విస్తరిస్తే మోదీ ఉపన్యాసాల ద్వారా జనాన్ని ఆకర్షించేవారు. బహుశా ఇప్పుడు ఎందుకో ఆయన ఉపన్యాసాలు రొటీన్‌గా, సాదాసీదాగా అనిపిస్తున్నాయి. ప్రత్యర్థులపై ఆయన ఎంత తీవ్రమైన ఆరోపణలు చేసినా వాటిని జనం అంత పట్టించుకోనట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుల మాటల్లో, చేతల్లో నిజాయితీ లేకపోతే వారి విలువ కూడా ఇదే రకంగా ప్రశ్నార్థకం అవుతుందనడంలో సందేహం లేదు. ఒకప్పుడు ఆకాశమంత ఎత్తున ఎదిగిన నేత కూడా మాట్లాడిందే మాట్లాడుతూ, తన మాటలను తానే తిప్పిగొడుతూ, ఇతరుల తప్పులను విమర్శిస్తూ తాను కూడా అదే తప్పులు చేస్తున్నప్పుడు అతడు ప్రజల దృష్టిలో కుదించుకుపోక తప్పదు. పైగా ఎవరిపైన అయినా తాను విమర్శలు సంధిస్తున్నప్పుడు ఆ విమర్శలు హృదయంలోంచి రావడం లేదని జనం గ్రహించడం మొదలు పెడితే ఆ ఉపన్యాసం వారికి పేలవంగా కనిపిస్తుంది. ఎన్ని హావభావాలు ప్రదర్శించినా అవి నాటకీయంగా కనిపిస్తాయి. గత వారం ప్రధానమంత్రి తెలంగాణ బహిరంగ సభలో ప్రసంగిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని అత్యంత అవినీతి ప్రభుత్వంగా అభివర్ణించారు. ఆ వెంటనే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందిస్తూ మేఘాలయలో కాన్రాడ్ సంగ్మాను, మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను కూడా అవినీతిపరులుగా అభివర్ణించిన బీజేపీ ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే వారి భాగస్వామ్యంతో ప్రభుత్వాలను ఏర్పర్చిన విషయాన్ని ప్రశ్నించారు. విచిత్రమేమంటే కేసిఆర్‌పై మోదీ చేస్తున్న విమర్శలు తమకే ఆత్మవిశ్వాసం కలిగించడం లేదని రాష్ట్ర బీజేపీ నేతలే అంటున్నారు. గత ఏడాది హైదరాబాద్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో బీజేపీలో కనపడినంత ఊపు క్రమక్రమంగా తగ్గిపోవడానికి ప్రధాన కారణం ఆ ఊపును ఒక నిర్మాణంగా మార్చుకునేందుకు, బీజేపీలో చేరిన నేతలకూ, పార్టీ అధ్యక్షుడికీ మధ్య సయోధ్యను ఏర్పర్చేందుకు, పార్టీ అధ్యక్షుడిని సరైన దారిలో నడిపించేందుకు కేంద్ర నేతలు అవసరమైనంత వేగంగా చర్యలు తీసుకోకపోవడమే అని ఎవరికైనా అర్థమవుతుంది. ఇప్పుడు అధ్యక్షుడిని మార్చినంత మాత్రాన కోల్పోయిన ఊపును సంపాదించడం సాధ్యమవుతుందా, ఉద్దేశపూర్వకంగానే నాయకత్వం తమ కార్యకర్తల పోరాట స్ఫూర్తిని తానే నీరు కార్చిందా అన్న ప్రశ్నలు ఆ పార్టీ నేతల్లోనే వ్యక్తమవుతున్నాయి.జగన్ విషయంలో కూడా బీజేపీ అధిష్ఠానం అదే విధంగా వ్యవహరిస్తోంది. కేంద్రం పంపిస్తున్న డబ్బుల్ని జగన్ ప్రభుత్వం లూటీ చేస్తోందని జూన్ 11న విశాఖపట్టణంలో తీవ్రంగా విమర్శించిన అమిత్ షా ఆ తర్వాత కొద్ది రోజులకే జగన్‌కు ఢిల్లీలో అపాయింట్‌మెంట్ ఇచ్చి గంటకు పైగా మాట్లాడారు. ఆ తర్వాత మోదీ కూడా మరో గంట ఆయనకు సమయం కేటాయించారు. గత నాలుగేళ్లుగా జగన్ ప్రభుత్వానికి పూర్తి అండదండలిస్తూ, గతంలో విడుదల చేయని నిధులను కూడా విడుదల చేస్తూ, తమ కార్పొరేట్ స్నేహితులను జగన్ మచ్చిక చేసుకునేలా చేస్తూ, ఆయనకు సంబంధించిన కేసుల విషయంలో ఉదాసీనంగా ఉంటూ, ఏజెన్సీల చర్యల విషయంలో కూడా జోక్యం చేసుకుంటూ ఉన్నప్పుడు ఏపీలో బీజేపీ నిలదొక్కుకుంటుందని ఆ పార్టీ నేతలు ఎలా అనుకోగలరు? అసలు నాలుగేళ్లుగా ఏపీలో బీజేపీ కనీస ప్రతిపక్షంగానైనా వ్యవహరించిందా? సోషల్ మీడియాలో, పత్రికల్లో కనపడే నేతల హడావిడే కాని, తమకు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని, ప్రజల్లోకి వెళ్లి నిర్మాణాత్మక విమర్శలు చేస్తూ బలోపేతం కావాలని బీజేపీ అధిష్ఠానం ఏనాడైనా భావించిందా? ఎన్నికలు కొద్ది నెలలు ఉండగా ఇప్పుడు పార్టీ నాయకత్వాన్ని మార్చడం ద్వారా ఫలితం ఏమైనా ఉంటుందా? నిజానికి జాతీయ స్థాయిలో రెండుసార్లు భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత దక్షిణాదిలో కూడా బీజేపీ తన కాషాయ ధ్వజాన్ని రెపరెపలాడిస్తుందని అనేకమంది భావించారు. కాని కర్ణాటకలో చేసిన అనేక ఘోర తప్పిదాల మూలంగా ఉన్న అధికారం కోల్పోగా, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ స్థానిక నేతలకు తగిన దిశానిర్దేశం చేయలేకపోయారు. కర్ణాటకలో అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి శాసన సభా పార్టీ నేతను నియమించలేని దుస్థితిలో బీజేపీ పడింది. గత్యంతరం లేక యడ్యూరప్పను ఢిల్లీ పిలిపించుకుని ఆయన సలహా ప్రకారం బొమ్మయిని శాసన సభా నేతగా నియమించవలిసి వచ్చింది. బహుశా ఆయన డిమాండ్ మేరకు ఆయన కుమారుల్లో ఒకరిని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా, లేక మరొకరిని కేంద్రమంత్రిగా నియమించాల్సి వస్తుందేమో? కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత రాజస్థాన్‌లో వసుంధరా రాజేకు వ్యతిరేకంగా ఏమైనా చేయడానికి బీజేపీ నాయకత్వం వెనుకాడుతోందని అంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్ర రాజకీయాలపై తన పట్టు బిగించడమే కాక, జాతీయ స్థాయిలో ప్రచారానికి ఉవ్విళ్లూరుతున్నారు. కాంగ్రెస్ మాదిరే పలు రాష్ట్రాల్లో బీజేపీకి తిరుగుబాటు అభ్యర్థుల బెడద పెరుగుతోందని చెప్పడానికి గత ఏడాది జరిగిన హిమాచల్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం.ఈ నేపథ్యంలో వచ్చే వారం జరిగే రెండు ప్రధాన కూటముల సమావేశాలు దేశంలో భావి రాజకీయ పోరాట స్థితిగతుల గురించి ఒక అంచనాకు వచ్చేందుకు తోడ్పడనున్నాయి. జూలై రెండో వారంలో కాంగ్రెస్, ప్రతిపక్షాలు బెంగళూరులో సమావేశమైతే మూడో వారంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల సమావేశం జరుగనుంది. దేశంలో రెండు మూడు ప్రాంతీయ పార్టీలు తప్ప ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధపడడం, వీరిలో నాలుగైదు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు మాజీ ముఖ్యమంత్రులు కూడా ఉండడం చెప్పుకోదగ్గ విషయం. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల్లో శివసేన, అకాలీదళ్ మరికొన్ని చిన్నా చితక పార్టీలు తప్ప బీజేపీతో మనస్ఫూర్తిగా చేతులు కలిపే పార్టీలు లేవనే చెప్పాలి. ఏమైనా దేశంలో రాజకీయ శక్తులు ఏఏ దిశన వెళతాయో ఒక స్పష్టత ఏర్పడేందుకు ఈ సమావేశాలు ఆస్కారం కలిపిస్తాయి. ప్రస్తుతం బీజేపీతో అంటకాగుతున్న పార్టీలు, లేదా అవసరార్థం దాసోహమన్న పార్టీలు కూడా ఎన్నికల తర్వాత ఫలితాలను బట్టి తమ వైఖరిని మార్చుకుంటాయనడంలో సందేహం లేదు.దేశ రాజకీయ వాతావరణంపై మోదీ ప్రభావం గురించి చర్చ జరుగుతున్న సమయంలోనే ఈడీ డైరెక్టర్ సంజయ్ కుమార్ మిశ్రా సర్వీసును మాటిమాటికీ పొడిగించడాన్ని చట్ట వ్యతిరేకంగా పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

# స్వీడన్ నాటో సభ్యత్వానికి మెలిక పెట్టిన టర్కీ!

తమ దేశంలో వేర్పాటు వాదులు, కర్దిష్ వర్కర్స్ పార్టీ వంటి ఉగ్రవాదులను స్వీడన్ బలపరస్తున్నదని, ఖురాన్ దహనంతో సహా ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలను అనుమతించిన కారణంగా తాము అంగీకరించేది లేదని గతంలో టర్కీ ప్రకటించింది. ఇప్పుడు తమకు ఐరోపా సమాఖ్యలో సభ్యత్వానికి లంకె పెట్టింది. టర్కీని సంతుష్టీకరించేందుకు స్వీడన్ ఉగ్రవాద చట్టాల్లో మార్పు చేసింది. వాటితో టర్కీ సంతృప్తి చెందలేదు. ఐరోపా సమాఖ్య తలుపులు తెరుస్తారేమోనని ఐదు దశాబ్దాలుగా గుమ్మం ముందు పడిగాపులు కాస్తున్నాం. సమయం వచ్చింది గనుక చెబుతున్నా మాకు సమాఖ్యలో సభ్యత్వానికి అంగీకరిస్తే మేము నాటోలో స్వీడన్ ప్రవేశానికి అడ్డుతొలుగుతామని టర్కీ అధ్యక్షుడు రిసెప్ తాయిప్ ఎర్డోవాన్ సోమవారం నాడు మెలిక పెట్టాడు. లిథువేనియా రాజధాని విలినస్‌లో మంగళ, బుధవారాల్లో జరగనున్న నాటో కూటమి వార్షిక సమావేశాల్లో పాల్గొనేందుకు వెళ్లే ముందు టీవీలో చెప్పాడు. ఆదివారం నాడు తాను అమెరికా అధినేత జోబైడెన్‌తో చర్చలు జరిపినపుడు ఈ అంశాన్ని స్పష్టం చేసినట్లు కూడా వెల్లడించాడు. ఈ అనూహ్య ప్రకటనతో పశ్చిమ దేశాలు కంగారు పడ్డాయి. ఇలా వివాదపడితే అంతిమంగా రష్యా అధినేత వ్లదిమిర్ పుతిన్ లబ్ధి పొందుతాడంటూ నష్ట నివారణకు పూనుకున్నాయి. మరోవైపున సోమవారం నాడే విలినస్‌లో ఎర్డోవాన్–స్వీడన్ ప్రధాని క్రిస్టెర్సన్ భేటీ జరిగింది. తరువాత స్వీడన్‌కు చారిత్రాత్మక క్షణం అంటూ తమ దేశ టీవీలో ప్రకటించినట్లు వార్తలు వచ్చాయి. కొత్త మెలిక తప్ప గతంలో విధించిన షరతులను టర్కీ పునరుద్ఘాటించలేదు గనుక మద్దతు ఖాయం అని భావించిందా లేక ఎర్డోవాన్ విలినస్ చేరుకున్న తరువాత తెరచాటు మంత్రాంగం ఏదైనా జరిగిందా అన్నది ఇది రాస్తున్న సమయానికి వెల్లడి కాలేదు. వైఖరిని మార్చుకున్నట్లు టర్కీ నుంచి ఎలాంటి సూచనా లేదు. విలినస్ సమావేశాల్లో స్వీడన్ ప్రవేశానికి ఆమోద ముద్ర కూడా ఎజెండాలో ఉంది. టర్కీ దానికి మోకాలడ్డటంతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పోరు ముగిసేంత వరకు నాటోలో ఉక్రెయిన్ చేరకూడదని అమెరికా అధినేత జో బైడెన్ చేసిన ప్రకటన కూడా తలనొప్పిగా మారింది. టర్కీ షరతులను తాము అంగీకరించేది లేదని ఐరోపా సమాఖ్య ప్రకటించగా స్వీడన్‌కు ఆమోదం తెలిపితేనే తాము ఎఫ్ 16 యుద్ధ విమానాలను టర్కీకి విక్రయిస్తామని అమెరికా మెలిక పెట్టింది. "ముందు ఐరోపా సమాఖ్యలో టర్కీ చేరికకు మార్గాన్ని సుగమం చేయాలి, తరువాత ఫిన్లండ్ మాదిరి స్వీడన్‌కూ మేము దారి ఇస్తాము. మేము 50 సంవత్సరాలుగా గేటు ముందు వేచి చూస్తున్నాం, నాటో లోని దేశాలన్నీ దాదాపు సమాఖ్యలో సభ్యులే" అని ఎర్డోవాన్ చెప్పాడు. తమ దేశంలో వేర్పాటు వాదులు, కర్దిష్ వర్కర్స్ పార్టీ వంటి ఉగ్రవాదులను స్వీడన్ బలపరస్తున్నదని, ఖురాన్ దహనంతో సహా ఇస్లాం వ్యతిరేక ప్రదర్శనలను అనుమతించిన కారణంగా తాము అంగీకరించేది లేదని గతంలో టర్కీ ప్రకటించింది. ఇప్పుడు తమకు ఐరోపా సమాఖ్యలో సభ్యత్వానికి లంకె పెట్టింది.



టర్కీని సంతుష్టీకరించేందుకు స్వీడన్ ఉగ్రవాద చట్టాల్లో మార్పు చేసింది. వాటితో టర్కీ సంతృప్తి చెందలేదు.ప్రపంచ రాజకీయాల్లో టర్కీ అనుసరిస్తున్న విధానాలే దానికి అమెరికా యుద్ధ విమానాల విక్రయం, ఐరోపా సమాఖ్యలో చేర్చుకొనేందుకు ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయి. తాజా పరిణామాలకు వస్తే 2016లో ఎర్డోవాన్‌ను పదవి నుంచి దించేందుకు ఒక విఫల కుట్ర జరిగింది. తరువాత తన పదవిని సురక్షితం కావించుకొనేందుకు చేసిన రాజ్యాంగ సవరణలతో మానవ హక్కులు, చట్టపరమైన ఆటంకాలను కల్పిస్తున్నట్లు వాటిని తొలగించి నిబంధనలన్నింటినీ పూర్తి చేస్తేనే చేర్చుకుంటామని సమాఖ్య చెబుతోంది. వీటి కంటే పుతిన్‌తో స్నేహం, ఇతర అంశాలు ప్రధానంగా పని చేస్తున్నాయని చెప్పవచ్చు. సిరియాలో పశ్చిమ దేశాలు మద్దతు ఇస్తున్న కిరాయి మూకలు, ఉగ్రవాదులను అణచేందుకు రష్యా తోడ్పడుతున్నది, దానికి టర్కీ మద్దతు ఇస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభాన్ని సృష్టించింది, దాన్ని కొనసాగించాలని చూస్తున్నది పశ్చిమ దేశాలు కాగా తాను మధ్యవర్తిగా ఉంటానని టర్కీ ముందుకు రావటం వాటికి సుతరామూ ఇష్టం లేదు. టర్కీకి అవసరమైన మిలిటరీ పరికరాలను నాటో, అమెరికా నుంచి కొనుగోలుకు వీల్లేకుండా ఆంక్షలు విధించారు. సిరియా నుంచి ఐరోపాకు వచ్చే 40 లక్షల మంది కాందిశీకులను రాకుండా చేసినందుకు ఇప్పటి వరకు ఐరోపా సమాఖ్య బిలియన్ల మేర యూరోలను అందచేసింది. మరో ఆరు బిలియన్లను అందచేసేందుకు కుదిరిన ఒప్పందాన్ని టర్కీ నిలిపివేసింది. ఐరోపా సమాఖ్య తల మీద తుపాకి గురిపెట్టినట్లుగా తమ షరతులను అంగీకరించకపోతే ఇతర ఐరోపా దేశాలకు కాందిశీకుల వరద పారిస్తామని టర్కీ బెదిరిస్తున్నది. ఈ పూర్వరంగంలో స్వీడన్ సభ్యత్వాన్ని అవకాశంగా తీసుకొని తన ప్రయోజనాలను నెరవేర్చుకోవాలని చూస్తున్నది. ఎర్డోవాన్ పెట్టిన మెలికను ఐరోపా కమిషన్ తిరస్కరించింది. స్వీడన్ నాటోలో, టర్కీ ఐరోపా సమాఖ్యలో చేరటం రెండూ వేర్వేరని, సమాంతరంగా జరుగుతున్న పరిణామాలు గనుక ఒకదానికి మరొకదాన్ని పోటీ పెట్టరాదని ప్రతినిధి దానా సిపినాంట్ స్పష్టం చేసింది. జర్మన్ ఛాన్సలర్ షల్జ్ కూడా ఆ వైఖరిని బలపరిచాడు. టర్కీ కోర్కెను తాను


సమర్ధిస్తున్నట్లు నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టోల్టెన్‌బర్గ్ చెప్పాడు. స్వీడన్ చేరికను టర్కీ బలపరుస్తుందని కూడా అన్నాడు. ఎర్డోవాన్ మెలిక పెట్టినప్పటికీ ఇప్పటికీ ఆమోదించే అవకాశం ఉందనే ఆశాభావం వెల్లడించాడు. విస్తరణకు సంబంధించి 2022 నివేదికలో సమాఖ్య పేర్కొన్న అంశాలు టర్కీ చేరిక అంత తేలిక కాదని స్పష్టం చేస్తున్నాయి. అక్కడ ప్రజాస్వామ్యం క్షీణిస్తున్నదని, చట్టబద్దపాలన, ప్రాథమిక హక్కులు, స్వతంత్ర న్యాయ వ్యవస్థల గురించి తీవ్ర ఆందోళన వెల్లడించింది.గ్రీసును బెదిరించకుండా ఉండేట్టైతే, నాటోలో స్వీడన్ చేరికను ఆమోదిస్తే తాము టర్కీకి ఎఫ్ 16 విమానాలను విక్రయించేందుకు సిద్ధమే అని అమెరికా గతంలో సందేశం పంపింది. విలినస్‌కు బయలుదేరిన జో బైడెన్ ఆదివారం నాడు విమానం నుంచే ఎర్డోవాన్‌తో గంటసేపు సంభాషించినప్పటికీ ఎలాంటి పురోగతి లేదని అమెరికా అధికారవర్గాలు చెప్పినట్లు వార్తలు. గ్రీసు పట్ల శతృత్వం, రష్యా నుంచి క్షిపణి రక్షణ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు టర్కీ నిర్ణయించినందున ఎఫ్–16 విమానాలను విక్రయించకూడదని గతంలో అమెరికా నిర్ణయించింది. ఇప్పుడు ఒక అడుగు దిగివచ్చినట్లు కనిపిస్తోంది. స్వీడన్ చేరికకు మద్దతు ఇస్తే టర్కీకి విమానాలు విక్రయించేందుకు అమెరికా పార్లమెంటు ఆమోదించవచ్చని వార్తలు వచ్చాయి. వాటిని తమకు వ్యతిరేకంగా వినియోగించరాదని గ్రీసు డిమాండ్ చేస్తోంది. ఏజియన్ సముద్ర జలాల్లో నౌకా సంచార హక్కుల గురించి వివాదం ఉంది. తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తూ రోజూ తమ దీవుల మీదుగా విమానాలు ఎగురుతున్నట్లు గ్రీసు చెబుతున్నది. ఆ దీవుల మీదుగా ఎఫ్16 విమానాలను అనుమతించకూడదని ఆరుగురు అమెరికన్ ఎంపీలు తమ విదేశాంగ మంత్రికి లేఖలు రాశారు. విలినస్ నాటో వార్షిక సమావేశాల్లో ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధ సాయం గురించి తప్ప నాటోలో ప్రవేశం మీద ఎలాంటి నిర్ణయమూ తీసుకొనే అవకాశం లేదు. అక్కడ పోరు ముగిసిన తరువాతే దాన్ని గురించి పరిశీలిస్తామని జో బైడెన్ సిఎన్ఎన్ టీవీతో చెప్పాడు. నాటో కుటుంబంలో ఉక్రెయిన్‌ను చేర్చుకోవాలా వద్దా అనే అంశం మీద సభ్యదేశాల్లో ఏకీభావం లేదని కూడా అన్నాడు. ఇప్పుడు

గనుక చేర్చుకుంటే మేమంతా యుద్ధంలో ఉన్నట్లే అవుతుంది. ఇప్పుడే ఓటింగ్ జరపాలనటం అపరిపక్వత అవుతుంది, ఒక దేశాన్ని చేర్చుకోవాలంటే ప్రజాస్వామీకరణతో సహా కొన్ని అర్హతలు ఉండాలి అని కూడా బైడెన్ చెప్పాడు. జర్మనీ కూడా అమెరికా వైఖరితో ఏకీభవిస్తోంది. నాటో నిబంధన ఐదును పరీక్షించే అవకాశం పుతిన్‌కు ఇవ్వకూడదని జర్మనీ కోరుకొంటోందని ప్రభుత్వ వర్గాలు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఉక్రెయిన్‌కు తక్షణమే నాటో సభ్యత్వం అన్న చర్చ అసంగతం, దానికి చేస్తున్న మంచిని మరచి దీని గురించి చర్చను అనుమతించటం విచారకరం. ఎవరూ ఇప్పటికిప్పుడు నాటోలో చేరాలని గట్టిగా చెప్పటం లేదు, దానికి తగిన మార్గం గురించి మాట్లాడుతున్నాం, ఇప్పుడు ఎలా సాయం చేయాలా అని ఆలోచిస్తున్నాం. దీని గురించి గాక సభ్యత్వం గురించి చర్చ పెట్టటం అంటే సమావేశాన్ని పక్కదారి పట్టించటమే, పశ్చిమ దేశాల్లో విబేధాలు ఉన్నట్లు అని చెప్పటమే, దీన్ని రష్యా స్వాగతిస్తుందని నాటో అధికారులు చెప్పినట్లు మీడియా పేర్కొన్నది.తమను వెంటనే నాటోలో చేర్చుకోవాలని, ఆధునిక అస్త్రాలను పెద్ద ఎత్తున సరఫరా చేయాలని ఉక్రెయిన్ డిమాండ్ చేస్తున్నది. అదే గనుక జరిగితే ఉక్రెయిన్ సంక్షోభ స్వభావమే మారిపోతుంది. పుతిన్ మీద నేరుగా ఆ కూటమి సేనలు యుద్ధానికి దిగవచ్చు. రష్యా దాడులకు దిగక ముందున్న పరిస్థితి వేరు, తరువాత తమ ప్రాంతాలను ఆక్రమించుకున్నందున నాటో సభ్యత్వం ఇవ్వాలని గతేడాది సెప్టెంబరులో జెలెన్స్కీ దరఖాస్తు చేశాడు. అనేక దేశాలు అందుకు మద్దతు తెలిపినా అమెరికా, జర్మనీ సిద్ధం కాలేదు. కొన్ని ప్రాంతాలు ఉక్రెయిన్ నుంచి వేరుపడి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాయి. క్రిమియా ద్వీపం తమదే అంటూ 2014 లోనే రష్యా స్వాధీనం చేసుకుంది. మరికొన్ని ప్రాంతాలు ఇప్పుడు దాని ఆధీనంలో ఉన్నాయి, అటువంటపుడు మధ్యలో సభ్యత్వం ఇవ్వటం, గతం నుంచి వర్తింపచేసి ఎదురు దాడులకు పూనుకోవటం నాటో ఐదవ ఆర్టికల్ నిబంధన పరిధి లోకి రాదని చెబుతున్నారు. దాన్ని సవరించి నాటోలో చేర్చుకొని రష్యాతో నేరుగా తలపడేందుకు నాటో కూటమి ప్రస్తుతం సిద్ధంగా లేదన్నది స్పష్టం.

# మనం చేయాల్సింది !?

అక్కడ కాసేది ఎండకాదుఅధికారం,
అక్కడి ఆకాశంలో విహరించేది
మదము మత్తు కలగలిసిన 'రొచ్చుమబ్బు'
బాకీపడ్డ చినుకులకోసం ప్రార్థించే చెమటపూలచెట్టు మీద
విసర్జనమలినజలాన్ని కురిపిస్తుందది నిర్లజ్జగా
అవమానం చెట్టుకి కాదు
తలవొంచుకోవాల్సింది చెట్టూ కాదు
అది సతత హరితఛత్రం,
దానికి తలవంపులేమిటి?
నేరం వర్షించిన మర్మావయానిదా?!
ఛీకొట్టాల్సింది విశాలనిర్మల వినీలాకాశాన్నా?!
నిందించాల్సిందీ.. నిలదీయాల్సిందీ
మూత్రమేఘాన్ని వెంటేసుకు తిరిగే పోకిరి గాలిపోగును
మూఢంలో ఉరుములహామీలతో ఆకాశాన్ని ఆవరించి
కార్తీకంలో పట్టుపీతాంబరాల్లా రెపరెపలాడుతుంటాయవి
చేసేది గర్జనల శుష్కవాగ్దానాలే తప్ప
జలధారల్ని వర్షించవుగాక వర్షించవవి
కాషాయవర్ణమేఘమాలను కాదు వానకోసం అర్థించాల్సింది,
కరిసమూహాల్లాంటి కారుమబ్బుల్ని
చెట్టుమొదట్లో మోకరిల్లాల్సిందెవరు?
మూత్రవర్షం కురిపించిన మదోన్మత్త పోకిరిమేఘం కదా!
మేఘాధిపతినని వొచ్చి కన్నీటితో కడగడమొక నాటకమని
ప్రతిచెట్టుకీ పుట్టకీ రాయకీ రప్పకీ తెలుసును
అదొక ప్రచార పటాటోపం..అధికారార్భాటం
నాటకంలో కీలకమైన అంతర్భాగం
ఎప్పుడో ఒక సందెవేళ నారింజరంగులు వెలిసిపోతాయి
చీకటిపాలనకు తెరపడుతుంది
మనం చేయవలసిందల్లా
ఉచ్చమబ్బేదో.. వర్షమేఘమేదో గుర్తించడమే.

– లాంగుల్య



## 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి..



అవనిగడ్డ, జులై 12 ప్రజాపాలన:అవనిగడ్డ మండలం అవనిగడ్డ 3వ సచివాలయంలో ఏర్పాటు చేసిన "జగనన్న సురక్ష క్యాంపులో" పాల్గొని 1046సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేసిన అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ "జగనన్న సురక్ష క్యాంపు" కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని,ప్రజలకు ఏదైనా సర్టిఫికెట్స్ కావాలంటే ఆఫీస్ల చుట్టూ తిరిగే పని లేకుండా వాలంటీర్స్,సచివాలయ ఉద్యోగుల ద్వారా వారి సమస్యలను కనుక్కుని వారికీ కావలసిన పత్రాలను మంజూరు చేసే కార్యక్రమం తలపెట్టడం జరిగిందని,అందువల్ల ఏళ్ళ తరబడి పరిష్కారం కానీ ఎన్నో అభ్యర్థనలు సంరదవంతంగా పేద మధ్యతరగతి ప్రజలకు అందించడం జరుగుతందని,ఈ యొక్క అవకాశాన్ని గుర్తించి ప్రజలకు చేరావేసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలిసినదిగా వాలెంటీర్స్,నేతలు,అధికారులు వారికీ అవగాహనా కల్పించాలని వారికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి,జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ,నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ బాషా,ఎంపిటీసీలు గోళ్ళ కృష్ణకుమారి,తోట గణేష్,వార్డు మెంబర్లు పడమటి రాజ్యలక్ష్మి,షేక్ కాసిం సాహెబ్ మరియు ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో రామకృష్ణ,ఇన్చార్జ్ ఎంపీడీవో శైలజ కుమారితోపాటు సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, గృహసారథలు,సచివాలయం కన్వీనర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## 'పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం





మచిలీపట్నం, జులై 12 ప్రజాపాలన:రాష్ట్రప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమండ్రి గౌతమి నేత్రలయం ఆప్టొమెట్రిస్ట్ తిరుపతి 18 మందికీ కంటి పరీక్షలు నిర్వహించి, ఒకరికి శస్త్ర చికిత్సలు అవసరమన్నారు. వారికి రాజమండ్రిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తామన్నారు. విజయవాడ దుహిత డెంటల్ కేర్ వైద్యులు డా. కే. సుభద్ర 15 మందికి దంత పరీక్షలు చేసి తగు సూచన లిచ్చారు. ప్రతి నెల 2వ బుధవారం దంత, నేత్ర పరీక్షలు జరుగుతాయని, 4వ బుధవారం నేత్ర పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షులు కారుమూరి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, వైస్ ప్రెసిడెంట్రాఘవరావు, ట్రెజరర్ శంకర రావు, జాయింట్ సెక్రటరి బి దుర్గారావు, యం సత్య నారాయణ, యల్ వెంకటేశ్వరరావు, సిహెచ్ నాగేంద్ర రావు, సయ్యద్ పీర్,గౌతమి నేత్రాలయం ప్రోగ్రాం మేనేజర్ భాను సతీష్ పాల్గొన్నారు.

## సహస్ర ఘట్టాభిషేకానికి హాజరవ్వండి

వేదాద్రి జూలై 12 ప్రజాపాలన ప్రతినిధి వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సకలజనుల ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని దేవాలయంలో ఆలయ పం డితులు మధ్య వేద మంత్రోధ్ధారణల మధ్యపావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ చెందిన పుణ్య క్షేత్రమైన స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసి యు న్న వేదాద్రి గ్రామం, శ్రీ యోగానంద లక్ష్మీ నరసిం హ స్వామి వారి దేవస్థానము నందు నెలకొనియున్న క్షేత్ర పాలక శ్రీ పార్వతి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయము నందు లోకకల్యాణార్థం, సకలజనులు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృ ద్ధిగా పండాలని శ్రీ విశ్వేశ్వర స్వామి వారికీ స్వస్తిశ్రీ చాంద్రమాన శోభకృత్ నామ సం.ర ఆషాడ బహుళ ఏకాదశి గురువారం నుండి "సహస్ర ఘట్టాభిషేకము" దేవస్థాన సిబ్బంది మరియు భక్తుల సహాయ సహకా రములతో, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ఇంది రాదత్తుఅధ్వర్యంలోదేవస్థానకార్యనిర్వహణాధి కా రిణి శిరిపరపు హేమలత దేవిపర్యవేక్షణ లో జరుపు టకు నిశ్చయించడమైనది

## అట్లూరి ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు కళ్ళజోళ్ళు పంపిణీ



నూజివీడు, ప్రజా పాలన ప్రతినిధి: నూజివీడు మం డలం గొల్లపల్లి గ్రామంలోని పేద లకు ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ చేసినట్లు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ది 27-06-2023న నిర్వహించిన కంటి మెడికల్ క్యాంపు నందు పరీక్షలు నిర్వహించి అర్హులైన 75మందికి కంటి ఆపరేషన్స్ చేయించినట్లు తెలిపారు. అంతేకాకుండా మిగిలిన కంటి చూపు తగ్గిన 107 మందికి కళ్ల జోళ్ళు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మాజీ సర్పంచ్ చౌటపల్లి కిషోర్, పానుగంటి నాగేశ్వరరావు, ఒరుగు రవి, కె పి రాజబాబు, పి వి నాగరాజు, ఎల్ కాంతారావు, శివాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మద్దతుగా డాక్టర్ చదలవాడ సంఘీభావ యాత్ర



**సంఘీభావ యాత్రకు వేలాది సంఖ్యలో పాల్గొన్న టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు**

**టీడీపీ కార్యకర్తలను అక్రమ కేసులతో వేధించి,హత్యలు చేయించిన వైసిపి ని ఏమి చేద్దాం**

**ప్రభుత్వ భూమి కబ్జాలు,మాఫియాతో నాలుగేళ్లలో నాలుగు వేల కోట్లు దోచుకున్నారు**

**ప్రజల మద్దతుతో చంద్రబాబు ముఖ్యమంత్రిగా నేను ఎమ్మెల్యేగా నరసరావుపేటలో టీడీపీ జెండా ఎగరేస్తా**

**350 రోజుల్లోనే లోకేష్ బాబు 4000 కిలోమీటర్లు పూర్తి చేస్తారు**

**నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్. చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 12 (ప్రజా పాలన ప్రతినిధి): నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలో నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో మంగళవారం నాడు పార్టీ కార్యాలయం నుంచి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ......సంఘీభావ పాదయాత్రకు మద్దతుగా పాల్గొన్న వేలాది మంది ప్రజలను చూస్తుంటే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఓటమికి తొలి అడుగు పడిందన్నారు.గడచిన నాలుగేళ్లలో టీడీపీ కార్యకర్తలను, వైసిపి అవినీతిని ప్రశ్నించిన ప్రజాస్వామ్యవాదులను పోలీసులను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులతో వేధించారని మండిపడ్డారు. నరసరావుపేట అభివృద్ధికి డాక్టర్ కోడెల చేసిన అభివృద్ధి చిహ్నాలు ఉ ండకూడదని వైసిపి ప్రభుత్వం వచ్చిన రెండో రోజు నుంచే శిలా ఫలకాలు ధ్వంసం చేయించారని ఆరోపించారు. అభివృద్ధిని ఆటం కపరుస్తూ సహజ వనరులను, భూమిని, మట్టిని, మాఫియాలతో దోచుకున్నారని అన్నారు. కోట్ల రూపాయలు సంపాదించారని వైసీపీ గుండాల అవినీతికి అడ్డొస్తున్నారని షేక్ ఇబ్రహీం,వెన్నా బాలకోటి రెడ్డిలను హత్య చేయించిన దుర్మార్గులు అని మండిపడ్డారు.జీ టాక్స్ లతో ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నారన్నారు. నాలుగేళ్ల పాలనలో 40 ఏళ్ల దోపిడీ చేశారని అన్నారు.రాష్ట్రానికి పట్టిన శనిద్రం నియోజకవర్గానికి పట్టిన దరిద్రం త్వరలోనే వదులుతుందని నవంబర్,డిసెంబర్ లోనే ఎన్నికలు వస్తాయని డా.చదలవాడ అరవింద బాబు ప్రజలకు శుభవార్త తెలిపారు.ఎన్నికల్లో గోపిరెడ్డిని ప్రజల మద్దతుతో ఓడిద్దామని,. నారా లోకేష్ బాబు 154 రోజుల్లో 2000 కిలోమీటర్లు పూర్తి చేసారని 4000 కిలోమీటర్లు 350 రోజులకు పూర్తి చేసి ప్రజల మద్దతుతో వైసీపీ అవినీతి అక్రమాలకు చర్మ గీతం పాడుతా రన్నారు. వైసిపి అవినీతి అక్రమాల పై శ్రీకృష్ణదేవరాయులు లాగా లోకేష్ బాబు మాటల దండయాత్ర చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారని తెలిపారు.ప్రజల మద్దతుతో రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యేగా నరసరావుపేటలో పసుపు జెండా ఎగరవేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర టీడీపీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డా.కడియాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అడుగడుగునా అవినీతి రాజ్యమేలు తుందని అవినీతిని అంతం చేసే అస్త్రం తెలుగుదేశం పార్టీనే అన్నా రు. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రజా వేదిక కూల్చడం ప్రశ్నించిన వారిని భౌతికంగా ఎలిమినేట్ చేయడం తప్ప రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు.జగన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.రాజధాని నిర్మాణం కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతుల త్యాగాలను మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడుతున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డి అధికారాన్ని ముక్కలు ముక్కలు చేసి బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర గ్రంధాలయ శాఖ చైర్మన్ దాసరి రాజా మాస్టర్ మాట్లాడుతూ లోకేష్ బాబుకు బాగా ఇష్టమైన నియోజకవర్గలలో నరసరావుపేట నియోజకవర్గం ఒకటియని రాజకీయ చాతుర్యం కలిగిన నరసరావుపేటలో అవినీతిపరులను తరిమివేసి 2024 ఎన్నికల్లో అరవింద బాబుని గెలిపించి టిడో జెండా ఎగురవేసి లోకేష్ బాబుకు కానుకగా అందిద్దామన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు క్రియాశీలకంగా వ్యవహరించాలని దాసరి రాజా మాస్టర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.2014-19 చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాన్ని వెలిగించారని గుర్తు చేశారు. వట్టిమట్టి హామీలతో,తెలుగుదేశం పార్టీ పై విషం చిమ్మి ప్రజలను తప్పుదారి పట్టించి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి పన్నుల పేరుతో పేద ప్రజల రక్త మాంసాలను దోచుకున్నారని మండిపడ్డారు.175 నియోజకవర్గా ల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన టీడీపీ కార్యకర్తలను అక్రమ కేసులతో వేధించారని కేసులకు భయపడని వారిని హత్యలు చేయించారని వేదన వ్యక్తం చేశారు.2024 ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి చేసిన ప్రతి తప్పుకు మూల్యం చెల్లించేలా తెలుగుదేశం పార్టీని అధికారంలో తీసుకు రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్,మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి విశ్వేశ్వర రావు, రొంపిచర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పులికూరి జగ్గయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు పుడోట సునీల్,మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మన్నన్ షరీఫ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ మీరవాలి,తెలుగు యువత నాయ కులు కుమ్మేత కోటి రెడ్డి,శాఖమురి మారుతి,మొహమ్మద్ రఫీ,గాడిపర్తి సురేష్,మహిళా నాయకులు దాసరి ఉదయ్ శ్రీ,కదం నాగజ్యోతి, కనుమూరి లక్ష్మీ,కొంద్రగుంట లక్ష్మీ కృష్ణ,మాజీ ఎంపీపీలు కడియం కోటి సుబ్బారావు,మెుండితోక రామారావు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పులిమి రామిరెడ్డి,బొడ్డపాటి పెరయ్య,మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మైనార్టీ నాయకులు మీరవాలి, మాబు,పెరికాల రాయప్ప, చింతి రాల బాలు,కాంద్రతి సాంబయ్య, తిరుమలకొండ నరసింహారావు, వనమా శివ,అత్తులూరి సుబ్బారావు, కడియాల తాండవ్ కృష్ణ, జాగర్లమూడి హనుమంత రావు, వసంత ఎల్లమంద,గూడూరు శేఖర్,చల్లా సుబ్బారావు,సికినం అమర్నాథ్,బొప్పిడి వెంకయమ్మ, గాదెల రాఘవరావు, గుత్తా అంకమ్మ టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: సీపీఎం



దేవనకొండ ప్రజాపాలన ప్రతినిధి: ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పత్తి, ఆముదము, వేరుశనగ తదితర విత్తనాలను పొలాల్లో నాటి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మొలకలు రాక నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, నాయకుల అశోక్, యూసుఫ్ భాష బుధవారం డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కు సుదర్శన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ప్రారంభంలో పత్తి ఇతర విత్తనాలు ఒకటికి రెండుసార్లు రైతులు ఆశతో విత్తనాలు వేశారని కానీ నాటిన, వేసిన విత్తనాలు మొలవక, మొలచిన గిటక బారిపోవడం, ఎర్రబారిపోవడంతో రైతుకు చాలా నష్టం జరిగిందన్నారు. ఎకరాకు వేలకు వేలు రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు వర్షాభావ పరిస్థితి వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అప్పుల పాలవుతున్నారని వెంటనే ప్రభుత్వం ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని వారికి ఉచితంగా విత్తనాలు, మందులు, ఎరువులు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో ఆలస్యంగా విత్తనాలు వేస్తున్న నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ తగిన సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టం ప్రభుత్వం ఎంత అంగం తగ్గించే విధంగా చూడాలని వారు కోరారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు కూడా సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. పందికొన రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కుడి కాలువకు నీళ్లు వదలాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు మహబూబ్ బాషా, ఓంకార్, అనిల్, పాండు, శ్రీనివాసులు, వీరన్న రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకులాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి: బి.శ్రీను నాయక్



పల్నాడు జిల్లా. నరసరావుపేట రూరల్ . జూలై 12 (ప్రజాపాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా, నరసరావుపేట లోని గల గిరిజన బాలికల , బాలుర గిరిజన గురుకులాల పాఠశాలలను ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ గిరిజన సంఘ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 31 గిరిజన గురుకుల పాఠశాలలకు సీనియర్ అసిస్టెంట్ పోస్టులు, 81 పాఠశాలలకు పోస్ట్ గ్రాడ్యుయేటర్ పోస్టులు, అంతపురం, ఎన్టీఆర్ జిల్లాల మినహాయించి ఆయా జిల్లాల్లోని గిరిజన గురుకులలో ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దానిలో భాగంగా నరసరావుపేట బాలికల, బాలుర గురుకులాల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ కావాల్సి ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులు ఏ విధంగా విద్యను అభ్యసిస్తారని మండిపడ్డారు. బాలుర గురుకులాల్లో మంచినీటి కొరత ఎక్కువగా ఉ ందన్నారు. అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వం ఖాళీ ఉన్న పోస్టులను భర్తీచేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అలా చేయక పోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు బి. చిన్న నాయక్,అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాస రావు, విద్యార్థి కన్వీనర్ కె. వాగ్యా నాయక్, కోశాధికారి బి.రాంబాబు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పవన్ చిత్రపటానికి పాలాభిషేకం



నరసాపురం, జూలై 12 (ప్రజాపాలన ప్రతినిధి) :వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు వాలంటీర్లతో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకు బుధవారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక డిఎస్పీ కార్యాలయానికి చేరుకుని పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన వైసీపీ నాయకులు, వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీఎస్పీ రవి మనోహరచారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు, వీరమహిళలు మాట్లాడుతూ వైసిపి నాయకులు జాతీయ రహదారిపై ఈ విధమైన అసాంఘిక కార్యక్రమాలు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఎవరి మనోభావాలను దెబ్బ తియ్యడానికి కాదని వాలంటీర్ల పేరుతో కొంత మంది రౌడీ మూకలు చేస్తున్న అసాంఘిక కార్యకలాపాలను ఆయన అలా ప్రస్తావించారని దీనిపై వైసీపీ నాయకులు కావాలనే వాలంటీర్లను రెచ్చగొట్టి ఈ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు తెర లేపుతున్నారని విమర్శించారు. దీనిని ప్రజలు అర్థం చేసుకుని ఈ రౌడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చాగంటి మురళి కృష్ణ (చిన్నా), వలవల నాని, ఆకన చంద్రశేఖర్, ఆకుల వెంకటస్వామి, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, వాతాడి కనకరాజు, గంటా కృష్ణ, తోట అరుణ, పోలిశెట్టి నళిని, వలవల సావిత్రి, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, లక్కు బాబి, పోలిశెట్టి గనేశ్వరరావు, యడ్లపల్లి మహేష్, పులి భుజంగరావు, బళ్ళ హనుమంతు, అయితం చిన్ని, గణేష్న శ్రీరామ్, చెన్నంశెట్టి రాజీవ్, కొల్లు జయరాజు, రామవరపు శ్రీరామ్, దూసనపూడి సత్యనారాయణ, పలువురు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు

# ఇంటింటా రేషన్‌కు ఇంకో గండం

## నెమ్మదించిన సరకుల పంపిణీ



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి: కర్నూలు సచివాలయం : ఇన్నాళ్లు ఒకసారి వేలిముద్ర వేసి సరకులు తీసుకున్న కార్డుదారులు ప్రస్తుతం రెండు వేలిముద్రలు వేస్తున్నారు. ఫలితంగా రేషన్ పంపిణీ నెమ్మదించింది. కార్డుదారులు గంటలకొద్దీ నిరీక్షిస్తున్నారు. సర్వర్ సతాయించడంతో ఎండీయూ ఆపరేటర్లు తిప్పలు పడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 11.95 లక్షల మంది కార్డుదారులు ఉండగా ఇప్పటి వరకు 6.68 లక్షల మంది సరకులు తీసుకున్నారు. ప్రతి నెలా పదో తేదీ నాటికి 70–75 శాతం పంపిణీ జరగాలి.. ఈనెలలో ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో రేషన్ పంపిణీ 50–60 శాతవే జరిగింది.

**ఎందుకీ రెండు**

కేంద్రం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాము ఇచ్చే ఉచిత బియ్యం గురించి ప్రజలకు తెలిసేలా కార్డుదారులతో వేలిముద్రలు వేయించాలని కేంద్రం నిర్ణయించింది. గత ఫిబ్రవరి నుంచి జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వవే రేషన్ బియ్యం ఇచ్చినట్లు ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఏ) కేంద్రం ఇస్తున్న బియ్యానికి సంబంధించి కార్డుదారుడితో కచ్చితంగా వేలిముద్రలు వేయించాలని కేంద్రం ఆదేశించింది. ఈనెల నుంచి అలా చేయకుంటే వచ్చే నెల ఉచిత బియ్యం సరఫరా ఆపేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**ఎండీయూ ఆపరేటర్ల ఆందోళన**

వచ్చే నెల కార్డుదారులతో రెండు మార్లు వేలిముద్రలు వేయించుకోవాలంటే తాము పనిచేయలేమని ఎండీయూ ఆపరేటర్లు చెబుతున్నారు. ఒక కార్డుదారునికి ఐదారు నిమిషాల సమయం పడుతోందని.. సర్వర్ మొరాయిస్తే అరగంటకు పైగా నిరీక్షించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. పది రోజుల్లో ఇంటింటికి రేషన్ పంపిణీ పూర్తయ్యేదని.. మరో వారం రోజులకుపైగా పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే నెలా కార్డుదారుడితో రెండుమార్లు వేలిముద్రలు వేయించుకోవాలని చెబితే తాము చేయలేమంటూ ఎండీయూ ఆపరేటర్లు ఇప్పటికే పౌరసరఫరాల, రెవెన్యూ శాఖ అధికారులకు విన్నవించారు. గంటలతరబడి నిరీక్షణ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇన్నాళ్లు ఇంటింటికి రేషన్ పంపిణీ 7.9 వర్షన్‌లో సాగింది.. ఈనెలలో ఒక కార్డుదారుడితో రెండు వేలిముద్రలు వేయించాలనే నిబంధన రావడంతో 7.9.1 వర్షన్‌లోకి మార్పు చేశారు. కార్డుదారుడు ఈ–పోస్ యంత్రంలో ఒక వేలిముద్ర వేసి సరకులు తీసుకునేందుకు రెండు నిమిషాలు పట్టేది. ప్రస్తుతం ఎన్ఎఫ్ఎస్ఏ పోర్టల్‌లో లాగిన్ అయి ఒక వేలిముద్ర వేయించుకుని.. ఆ తర్వాత ఏపీ స్టేట్ పోర్టల్‌లో లాగినై రెండో వేలిముద్ర వేయించుకునేందుకు ఐదారు నిమిషాల సమయం పడుతోంది. ఫలితంగా కార్డుదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దీనికితోడు సాంకేతిక సమస్యల కారణంగా బియ్యం ఒక్కటే తీసుకుని.. రాష్ట్ర ప్రభుత్వంఇచ్చే అరకిలో పంచదార కోసం వేచి ఉండలేక బియ్యంతో సరిపెట్టుకుంటున్నారు. కర్నూలు 10.. నంద్యాల 19వ స్థానం కర్నూలు జిల్లాలో 6.61 లక్షల మంది కార్డుదారులుండగా.. గత పది రోజుల వ్యవధిలో 3.98 లక్షల మంది (62.55 శాతం) సరకులు తీసుకున్నారు. నంద్యాల జిల్లాలో 5.33 లక్షల మంది కార్డుదారులు ఉండగా 2.70 లక్షల మంది (50.69 శాతం) సరకులు తీసుకెళ్లారు. రేషన్ పంపిణీలో కర్నూలు జిల్లా రాష్ట్రంలో 10వ స్థానంలో ఉండగా.. నంద్యాల జిల్లా 19వ స్థానానికి పడిపోయింది.

**పిడికెడు బియ్యం ఇవ్వని రాష్ట్రం**

కేంద్రం బియ్యం ఉచితంగా ఇస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలలుగా కందిపప్పు ఇవ్వడం లేదు. అర కిలో పంచదార ఇస్తున్నారు. అది కూడా పట్టణ ప్రాంతవాసులకే పరిమితం చేశారు. ఉమ్మడి జిల్లాలో కార్డుదారుడికి కందిపప్పు కిలో చొప్పున 6,734 మందికి, పంచదార అర కిలో చొప్పున 3.54 లక్షల మందికి, పది పట్టణాల కార్డుదారులకు గోధుమపిండి కిలో రూ.16 చొప్పున ఇవ్వాల్సి ఉండగా.. అరకొరగా 30,968 మందికి పంపిణీ చేశారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయాలి



నరసాపురం, జూలై 12 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర ఈ నెల 15వ తేదీ శనివారం నరసాపురం నియోజకవర్గంలో నరసాపురం నుండి మొగల్తూరు గ్రామం వరకు నిర్వహించనున్న నేపథ్యంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి బుధవారం మొగల్తూరు మండలంలో పర్యటించి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోను మహిళలకు వివరించారు. నియోజవర్గంలో జరగనున్న బస్సు యాత్రలో మహిళలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, మండల మహిళా అధ్యక్షురాలు సావిత్రి, పట్టణ మహిళా కార్యదర్శి షేక్ యూసఫ్ బేగం, మహిళా కమిటీ సభ్యులు బోరా చిన్నాయమ్మ, బస్వాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యాలయం ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూలై 12 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని 6 వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కూచిపూడి మరియు భరతనాట్య శిక్షణ కేంద్రం (కూచి పూడి నృత్యాలయం)ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఎన్నో అవార్డులు సా ధించిన నిర్వాహకురాలని ప్రత్యేకంగా అభినందించా రు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ యాకూబ్ అలీ, కో ఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, కొండ తదితరులు పా ల్గొన్నారు

## 10 లీటర్ల సారా తో వ్యక్తి అరెస్టు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:అక్రమంగా సారా తరలిస్తున్నారని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మంగళ వారం జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన ఈ దాడుల్లో అక్రమంగా సారా తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన గళ్ళ ఉమామహేశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు.

## వాలంటీర్లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు: రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ మహిళ అధ్యక్షురాలు నంగా పద్మజా రెడ్డి




తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: పాకాల మండలంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వాలంటీర్ల ర్యాలీతో వెల్లువెత్తున నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ మహిళ అధ్యక్షురాలు నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లపై జనసేన పార్టీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై బేసెరత్తుగా మహిళలకు వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని తీవ్రంగా డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ,వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వాలంటరీ వ్యవస్థ సచివాలయం ద్వారా ప్రజలకు నిత్యం ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎంతో చేదోడు వాదోడుగా ఉన్నారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ పనితీరును చూసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రి కూడా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని అలాంటి వాలంటరీ వ్యవస్థపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లను కించపరిచి బాధపెట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని,మహిళలు సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో ప్రాణాలు ఫణంగా పెట్టి వాలంటీర్లు అందించిన సేవలు అమోఘం అని, ప్రతి ఒక్కరు గుర్తుంచుకుంటున్నారని, అలాంటి వారిని ఇలా నీచంగా మాట్లాడడం ఎంతవరకు సభవు అని దీనిపై తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. పవన్ కళ్యాణ్ అవినీతి చేసే ప్రతి ఒక్కరి నాయకులను,పార్టీల గురించి ప్రశ్నిస్తున్నాను ప్రశ్నిస్తున్నాను అనే అతను వారిపై ఎలాంటి మాటలు మాట్లాడకుండా నిత్యం ప్రజలతో ఉండే వాలంటీర్లపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఆయన క్షమాపణ చెప్పకుంటే రాష్ట్రవ్యాప్తంగా మహిళలతో ఉద్యమ పోరాటాన్ని చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ధనలక్ష్మి, కస్తూరి, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలో లోకేష్‌కి పోటీ చేసే దమ్ము ఉందా..?: ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి జూలై 12 (ప్రజాపాలన): జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కావలి నియోజకవర్గ లో పోటీ చేసే దమ్ము ఉందా అని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎలక్షన్ లో మంగళగిరి లో ఓడించారు ఇప్పుడు కావలి లో ఓడిస్తారు పోటీకి సిద్ధమా అని ప్రతాప్ కుమార్ రెడ్డి సవాల్ చేశారు. నియోజకవర్గం లో పాద యాత్ర మొదలు పెట్టిన లోకేష్ (బజ్జి ల బుజ్జి కొండా) జనాదరణ కరువైందని చిర్రు బుర్రు అయిన మాజీ ముఖ్యమంత్రి తనయుడు (బజ్జిల బుజ్జికొండా)లోకేష్ స్థానిక నియోజకవర్గ నాయకులు పై అసహనం వ్యక్తం చేయలేక ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని హాస్యం వ్యక్తం చేశారు.నీ పక్కనే మైనింగ్, భూ కబ్జా,గ్రావెల్ ఇసుక మాఫియా టీడీపీ నాయకులును పక్కన పెట్టికొని మా పై ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని మీకు కొంచెం అయినా ఉందా బుద్ధి జ్ఞానం ఉందా అని హితవు పలికారు.మీ అబ్బా అధికారం లో ఉన్నప్పుడు (బజ్జిల బుజ్జి కొండ )లోకేష్ నిన్ను దొడ్డి దారిన ఎమ్ ఎల్ సి చేసి కంత్రీ మంత్రి అయిన విషయం రాష్ట్ర ప్రజలు అందరికి తెలుసు అని వివరించారు. మీరు అధికారం లో ఉన్నప్పుడు తుమ్మల పెంట లో సభ నిర్వహించినప్పుడు. ప్రతిపక్ష లో ఉన్నా నేను ఒంటరిగా వచ్చి సమస్య లను వివరించిన మీరు (టీడీపీ)ఏమి చేసినట్లు ..? శిలాఫలకాలు ఏర్పాటు, ఫోటో పోజులు చేసుకొని వెళ్లిన సందర్భం అని వివరించారు. ఇప్పుడు పాద యాత్ర పేరుతో ప్రజలకు మోసపూరిత హామీలు ఇస్తే నమ్మే పరిస్థితి లో లేరు ప్రజలు అని హెచ్చరించారు.మీరు అధికారం లో ఉన్నప్పుడు నియోజకవర్గ లో ఎక్కడైనా పనుల నిర్వహించారా...? టీడీపీ అంటే వెన్నుపోటు పార్టీ అని ఎద్దేవాచేశారు. 14 సంవత్సరం లో అధికారంలో ఉండి ఏమి చేశారు, వైసిపి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరం లో రామాయపట్నం పోర్ట్, జువ్వలదీన్నే,హార్బర్, మెగా లేవుట్ లో పేద ప్రజలకు 10 వేల జగన్నన్న గృహాలు ,నియోజకవర్గ పంచాయతీ లో సిమెంట్ రోడ్లు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి దే అని గర్వంగా చెప్పి ఎలక్షన్ కు వెళ్తామని నీతి నిజాయితీ గా పేద ప్రజలకు మంచి పరిపాలన ఇచ్చామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ జడ్పిటిసి జంపాని రాఘవులు, పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి , శివకుమార్ రెడ్డి, జగదీష్ రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై బగ్గుమన్న వాలంటీర్లు



పెనుగంచిప్రోలు జులై 12 ప్రజాపాలన ప్రతినిధి ఇటీ వల కాలంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వా లంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గ్రామంలో ఆ యనపై బగ్గుమన్నారు వాలంటీర్లను కించపరుస్తూ చే సిన వ్యాఖ్యలు సరికాదని ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారుపవన్ కళ్యాణ్ డౌన్ డౌన్, వాలంటీర్లకు ప వన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి అంటూ నినాదాలు చేసుకుంటూ పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద పవన్ కళ్యా ణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు తమపై చేసిన ఆరోప ణలపై తగు చర్యలు తీసుకోవాలని మండల ఎస్సైకి ఫిర్యాదు చేశారుఈకార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిర్లంపూడి వాలంటీర్లు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: వారాహి యాత్రలో భాగంగా పవన్ కళ్యాణ్ ఏలూరులో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రాష్ట్రంలో ఉన్న వాలంటరీ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాకినాడ జిల్లా కిర్లంపూడి వాలంటీర్లు నిరసన చేపట్టారు. స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి ఏనుగు వీధి సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం చేపట్టి పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకి నిరసనగా ఆయన ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలందిస్తున్న తమపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం పవన్ కళ్యాణ్ కు తగదని,వెంటనే రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి,ప్రజలకి వారధులుగా పనిచేస్తూ కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి తమని దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ మెచ్చికొంటే పవన్ కళ్యాణ్ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు.

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ కమిషనర్



గుడివాడ : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పలాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక 25వ వార్డులోని సచివాలయా పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు పాలేటి శివసుబ్రహ్మణ్యం(చంటి), వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్(పసి)లతో కలసి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పలు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌కె పుట్టినరోజు వేడుకలు



గుడివాడ : జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు బుధవారం వృద్ధుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక బేతవోలు లోని శాంతి వృద్ధుల ఆశ్రమంలో జనసేన నాయకుడు ఆర్‌కె పట్టినరోజు కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, మట్ట జగదీష్, చరణ్ తేజ్, కార్తీక్, తదితరులు, పాల్గొన్నారు.

## జనసేన అధినేతపై వైసీపీ నాయకులు అనుచిత వాఖ్యలకు నిరసన



గుడివాడ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ బుధవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణ లో ర్యాలీ నిర్వహించి నెహ్రూచౌక్ సెంటర్లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వైసీపీ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థలో లోటుపాట్ల గురించి మాట్లాడితే, వైసిపి నాయకులు వక్రీకరిస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సాయిన రాజేష్, వేమూరి త్రినాథ్, ఇంటూరి గజేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

## హిమాలయ వెల్నెస్ కంపెనీ నుంచి సరికొత్త క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్

గుంటూరు: భారతదేశంలోని ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లో ఒకటైన హిమాలయ వెల్‌నెస్ కంపెనీ, తమ బేబీ కేర్ రేంజ్ క్రీమ్ క్లెన్సింగ్ బేబీ బార్‌కి పీహెచ్ 5.5తో, కొబ్బరి పాల ప్రోటీన్, ఇతర సహజ పదార్థాల మిశ్రమం పోషకాలతో సుసంపన్నమైన కొత్త జోడింపుతో విడుదల చేశామని ప్రకటించింది. బేబీ బార్‌ను ప్రత్యేకంగా నవజాత శిశువులు, సున్నితమైన చర్మం కలిగిన శిశువుల కోసం 5.5 పీహెచ్ బ్యాలెన్స్‌తో రూపొందించగా, ఇది 100 శాతం సబ్బు రహితంగా ఉంటుంది. సహజమైన మాయిశ్చరైజర్‌ల సుగుణాలు శిశువు స్నానం చేసిన తర్వాత చర్మానికి పోషణ, రక్షణ, తేమను అందించడంలో సహాయపడుతుంది.

## యూసీసీ బిల్లుపై అభ్యంతరం తెలపాలని ఎంపీ కేశినేని నానికి టీడీపీ మైనారిటీ నాయకుల విన్నపం



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: ఉమ్మడి పౌరస్మృతి బిల్లుపై పార్లమెంటులో అభ్యంతరం తెలపాలని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)కి టీడీపీ మైనారిటీ విభాగం పశ్చిమ నియోజకవర్గ నేతలు వినతిపత్రం అందజేశారు. యూసీసీ చట్టం దేశంలోని ప్రతి ఒక్కరి హక్కులను, స్వేచ్ఛ స్వాతంత్రాన్ని హరించివేస్తుందని ముస్లిం మైనారిటీలు వ్యతిరేకస్తున్నారు. ఈ బిల్లుపై లా కమీషన్ జులై 14 వరకు దేశ ప్రజల అభిప్రాయాలు సేకరిస్తున్నందున, కేశినేని శ్రీనివాస్ (నాని) గతంలో ఎన్ఆర్సీ, సీఎఎ బిల్లులపై ఏ విధంగా ముస్లిం మైనారిటీల పక్షాన నిలబడ్డారో, అదే విధంగా యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లుపై అభ్యంతరం తెలపాలని టీడీపీ మైనారిటీ విభాగం నేతలు అభ్యర్థించారు.

## ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్ ప్రారంభం



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతూ వస్తోందని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ అమరావతి రీజినల్ సెంటర్, అకార్ ఇన్ఫో మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో, నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో ఐఐఐడీ డిజైన్ కాన్ఫ్లుయెన్స్ అండ్ షోకేస్ ను శుక్రవారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆనంతరం మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైనింగ్, బిల్డింగ్ మెటీరియల్ కు సంబంధించిన మెగా ఈవెంట్ ను నగరంలో నిర్వహించడం హర్షణీయమన్నారు. ఆయా రంగాల్లో చోటుచేసుకున్న నవీన ఆవిష్కరణలను స్థానికులకు అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకులను విష్ణు అభినందించారు. అనంతరం ఐఐఐడీ అధ్యక్షుడిగా ఎన్నికైన జిగ్నేష్ మోదీ మాట్లాడుతూ మూడు రోజులు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ ద్వారా ఈ ఎగ్జిబిషన్ లో ఏకకాలంలో డిజైన్ షోకేస్, స్టూడెంట్ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఐఐఐడీ అమరావతి సెంటర్ చైర్ పర్సన్, ఈవెంట్ కన్వీనర్ బాలార్క థెర్లీ మీడియాతో మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో అంతర్దృష్టితో కూడిన చర్చలు జరుగుతాయని, డిజైనర్లు, విద్యార్థులు, ఎగ్జిబిటర్లకు ఈ ఎగ్జిబిషన్ అనువైన వేదికను సృష్టిస్తుందని థెర్లీ అన్నారు.

## మాజీ సర్పంచ్ పాలాడి వెంకటేశ్వరరావు చేసిన ఉపకారం సభ్యులు మరవలేనిది

గోకవరం జులై 12 ప్రజా పాలనమండల కేంద్రమైన గోకవరం మాజీ సర్పంచ్ పాలాడి వెంకటేశ్వరరావు మృతికి ఆర్టీసీ రిటైర్డ్ యూనియన్ యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ప్రగాఢ సంతాపము వారి కుటుంబానికి తెలియజేశారు వెంకటేశ్వరరావు గారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తుంది 1999 సంవత్సరంలో గోకవరం డిపో మేనేజర్ గారికి సిబ్బందికి మధ్యన వివాదం ఏర్పడింది. ఆ సందర్భంగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అలీ గారితో ఆర్టీసీ అధికారులు ప్రీ ప్లాన్ గా సుమారు 60 మంది సిబ్బందిని అరెస్టు చేయించింది కోర్టు వారికి రిమాండ్ విధించింది ఉద్యోగుల సర్వీస్ నిబంధన లు ప్రకారము 48 గంటలు దాటి రిమాండ్ లో ఉంటే సస్పెండ్ అవుతారు 24 గంటలు అరెస్ట్ అయిన సిబ్బంది ఎక్కడ దాచింది తెలియ కొండా చేసింది ఇంకా 24 గంటలలో వారికి జామిన్ ఇచ్చి బైలు పై బయట తీసుకురావాలి అటువంటి టైములో రాత్రికి రాత్రి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారిని పిలిపించి గోకవరం సర్పంచ్ పాలాడి వెంకటేశ్వరరావు సిబ్బంది ఇళ్ల కు ఆస్తి వాల్యూషను కట్టించి పన్ను రసీదులు ఇప్పించి బెలు పై జైలు పాలు అయిన సిబ్బందిని బయటకు తీసుకు రావడానికి సహకరించారు చేసిన ఉపకారము వలన సభ్యులు సస్పెండ్ అవ్వకుండా చేయగలిగినారు అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరము వారి ఉపకారం ఆర్టీసీ కార్మికుల గుండెల్లో నిలచిపోయిందని యూనియన్ నాయకులు బత్తుల మంగరాజు కొమ్మరపూడి అప్పారావు కొండ్రపు అప్పారావు అడపా సన్యాసిరావు తెలియజేశారు

# పాడి రైతుల అభ్యున్నతి కోసం జగనన్న పాల వెల్లువ: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 12 ప్రజాపాలన:సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసేందుకు తద్వారా మహిళల ఆర్థిక పరిపుష్టికి కృషి చేసేందుకు జగనన్న పాల వెల్లువ ఎంతో దోహదపడుతుందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు.బుధవారం మధ్యాహ్నం మచిలీపట్నం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ జగనన్న పాలవెల్లువపై జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు ఎం.దినకర్ శామ్యూల్, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్, జిల్లా సహకార బ్యాంక్ అధికారి ఫణి కుమార్ తదితర శాఖల అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ,పాల వెల్లువ కార్యక్రమంనకు ప్రారంభం నుండీ మంచి స్పందన వచ్చిందన్నారు. జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను మహిళా పాడి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా సమావేశాలు ఏర్పాటు చేసి వివరించాలన్నారు. కృష్ణా జిల్లాలో పాలు ఇచ్చే పశువుల సంఖ్య 2 లక్షల 70 వేల 565 ఉన్నాయన్నారు, అలాగే పాల సేకరణ



కేంద్రాలు జిల్లాలో 422 ఉండగా అత్యధిక శాతం మంది పాడి రైతులు విజయ డైరీకు పాలు విక్రయిస్తున్నారన్నారు. అమూల్ పాల సేకరణ కేంద్రాల జిల్లాలో 580 ఏర్పాటు చేయాలని ఉద్దేశించగా, కేవలం బాపులపాడు మండలంలో 10 గ్రామాలలో అమూల్ పాల కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో 8 మండలాల్లో 69 పాల సేకరణ కేంద్రాలు గుర్తించి, రోజుకు 6200 లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అమూల్‌కు మిగతా సంస్థలకు మధ్య తేడా ఏమిటీ అనేది అందరం గుర్తుపెట్టుకోవాలని, పాల నుంచి చాక్లెట్లు తయారుచేసే వ్యవస్థ అమూల్‌కు ఉందని పాల ప్రాసెసింగ్‌లో దేశంలోనే మొదటి స్థానం అమూల్ సంస్థదే అన్నారు ప్రపంచంలోనే 8వ స్థానంలో ఉన్న సంస్థ అమూల్. దీనికి యజమానులు అంటూ ఎవరూ ఉండరని , పాలుపోసేవారే యజమానులని. అంతేకాకుండా మిగిలిన వారితో పోల్చితే.. అమూల్ సంస్థ పాలకు ధర అధికంగా ఇస్తుందన్నారు. అమూల్ సంస్థలో వాటాదారులంతా అంతా పాడిరైతులే ఉంటారన్నారు లాభాపేక్ష అనేది అమూల్‌కు లేదని, సంస్థ గడించే లాభాలన్నీ సంవత్సరానికి ఒకసారి తిరిగి పాడి రైతులకు ఇచ్చే గొప్ప ప్రక్రియ అమూల్ సంస్థ లోనే ఉందన్నారు. అందుబాటులో ఉన్న జాతులు(బ్రీడ్స్) పర్యావరణ కారకాల కారణంగా ఆంధ్రప్రదేశ్ భారత దేశంలో అత్యుత్తమ నాణ్యమైన పాలను ఉత్పత్తి చేస్తోందన్నారు. కానీ ఈ నాణ్యమైన పాలకు మంచి ధర మాత్రం లభించడం లేదన్నారు. జగనన్న పాలవెల్లువ ప్రారంభానికి ముందు ఏజెంట్లు మధ్యవర్తులు, ప్రైవేటు వ్యక్తులు పాల రైతులను దోపిడీ చేసేవారన్నారు. ఎక్కడైతే సహకార రంగం బలంగా ఉంటుందో అక్కడ పాల ఉత్పత్తులకు అధిక ఆదాయం వస్తుందన్నారు. దీనికోసం ప్రభుత్వం సహకార డైరీ రంగాన్ని బలోపేతం చేసి తద్వారా మహిళా పాడి రైతులకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు జగనన్న పాలవెల్లువ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. మహిళ పాడి రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామాల్లో పాడి రైతులకు మేలు చేసే సహకార సంస్థ తిరిగి బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ పథకంలో భాగంగా ఎలాంటి ష్యూరిటీలు లేకుండా మహిళ పాడి రైతులకు రూ.30 వేల వర్కింగ్ క్యాపిటల్ అందిస్తామన్నారు. ఎలాంటి ష్యూరిటీలు లేకుండా పాలు పోసే రైతులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా పాడి పశువులు కొనుగోలుకు రూ.1 లక్ష రూపాయలకు పైబడే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. పాడి రైతులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నారన్నారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి సంబంధించి జిల్లాస్థాయి పర్యవేక్షణ యంత్రాంగం బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు, మహిళా డైరీ అసోసియేషన్ సెంటర్లు మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల ఏర్పాటు అంశాలను వివరించారు. శ్రీనిధి, చేయూత లబ్ధిదారులను పాడి పశువులను కొనేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. జగనన్న పాలవెల్లువకు సంబంధించి ఎపిడిడిసిఎఫ్, పశు సంవర్థక శాఖ, సెర్ప్, పంచాయతీరాజ్, డిఆర్‌డిఎ, సహకార శాఖ, జిల్లా యంత్రాంగం, అమూల్ సాంకేతిక విభాగం సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.

## దళితుడు దార్ల సాంబయ్య సజీవ దహనం కేసులో మిగిలిన ముద్దాయిలని ఎఫ్ఐఆర్‌లో చేర్చి అరెస్టు చేయాలి


పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 12 (ప్రజా పలన ప్రతినిధి): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన దళిత యువకుడు దార్ల సాంబయ్య ను గత నెల 28వ తేదీన అతి కిరాతకంగా పెట్రోలు పోసి సజీవ దహనం చేసిన కేసులో ఒక్కరిని మాత్రమే అరెస్ట్ చేసి మిగిలిన ముగ్గురును తప్పించే ప్రయత్నం చేస్తున్న పోలీసు కుట్రల ను వ్యతిరేకిస్తూ బుదవారం గుత్తికొండ గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్ పాల్, మల్లెల చిన్నప్ప వారితోపాటు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు ప్రముఖ న్యాయవాది మల్లెల అశోక్,వట్టేపు మరియ దాసు,పిడతల సుధారాణి లు సందర్శించగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత యువకుడుని అతి పాశవికంగా చంపి నేటికీ 15 రోజులు గడుస్తున్నప్పటికీ జిల్లా ఎస్పీ గాని కలెక్టర్ కానీ బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం చాలా దారుణమని హత్య చేసిన ముద్దాయిలను కూడా తప్పించే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారని ఒక దళిత యువకుడు చంపబడితే అతి కొద్ది గంటల్లోనే వారికి అందవలసిన ప్రభుత్వం నుండి అందే నష్టపరిహారం నేటికీ అందజేయడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అతి పేద కుటుంబానికి చెందిన దార్ల సాంబయ్య తల్లి చిన్నమ్మాయి ఇప్పటికి చిన్న పూరి గుడిసెలో నివాసం ఉండటం ఈ ప్రభుత్వానికి కనపడలేదా అని ప్రశ్నించారు, ముద్దాయిలని తప్పించే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారని బాధితులు వాపోతున్నారని పోలీసు వ్యవస్థ ఇప్పటికైనా ముద్దాయిలని ఎఫ్ఐఆర్లో చేర్చకపోతే చలో గుత్తికొండ గ్రామానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాల దళిత ప్రజాసంఘాలతో పాటు కలిసొచ్చే రాజకీయ పార్టీలను కూడా పిలవనున్నట్లు తెలిపారు బాధిత కుటుంబానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం మరియు ఇంటి స్థలం ఐదు సెంట్లు కేటాయించి ప్రభుత్వం ఇల్లు నిర్మాణానికి హౌసింగ్ ద్వారా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ... బాధిత కుటుంబానికి పరామర్శించిన వారు కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగింది బాధితులను పరామర్శించిన వారిలో ఎస్సీ నాయకులు పంగులూరి విజయకుమార్, జై భీమ్ భారత పార్టీ నరసరావుపేట నాయకులు గేరపాటి మోహన్రావు, బందేల గోపి,కనుమూరి శాస్త్రి, కాల్వ చిన్నబాబు, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాల మహానాడు గోదా బాల,జూలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు ....



## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూలై 12 (ప్రజాపాలన ప్రతినిధి) :పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన కృషి సత్ఫలితాలను ఇస్తుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పేదల గృహ నిర్మాణాల్లో రాష్ట్రంలోనే ప్రస్తుతం 9 వ స్థానంలో ఉండి ముందంజలో ఉన్నామని రానున్న రెండు మూడు నెలల్లో మొదటి స్థానానికి చేరుకునే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విస్సాకోడేరు లే అవుటుకు సంబంధించి 3 వేల 434 మందికి ఇళ్ల పట్టాలను అందించడం జరిగిందని ప్రస్తుతం 2 వేల గృహ నిర్మాణాలు ప్రారంభం కాగా కొన్ని గృహాలకుసంబంధించి స్లాబులు కూడా పూర్తయ్యాయని విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రెండు కోట్ల 50 లక్షలతో విద్యుత్ సబ్ స్టేషన్ పనులు ప్రారంభించడం జరిగిందని కాలనీ వాసులకు పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు 62 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జగనన్న కాలనీలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, లబ్ధిదారులు ముందుకువచ్చి గృహ నిర్మాణాలు చేసుకోవాలని అన్నారు. భీమవరం నియోజకవర్గంలో దాదాపు 15 వేల మందికి పైగా ఇళ్ల స్థలాలను మంజూరు చేసి పట్టాలివ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి పైగా పేదల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో ఒక్క సెంటు స్థలమైన పేదలకు ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో జరిగిందని, నేడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నవరత్న పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే కాకుండా ప్రభుత్వపాలన ఇంటి ముంగిటకు తీసుకొచ్చిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 98 శాతానికి పైగా హామీలను ఈ నాలుగేళ్ల పాలనలో నెరవేర్చడం జరిగిందని ఆయన అన్నారు.



# సినిమాస్కోప్


## మరోసారి దళపతి విజయ్ - శంకర్..?



కోలీవుడ్ లో ఇప్పుడు భారీ స్టార్డం అండ్ మార్కెట్ ఉన్న హీరో దళపతి విజయ్. మరి విజయ్ హీరోగా ఇప్పుడు నటిస్తున్న “లియో” షూటింగ్ కంప్లీట్ చేయగా ఇప్పుడు తన పర్సనల్ లైఫ్ పై అయితే తాను ఫోకస్ పెట్టాడు. ఇక ఇదిలా ఉండగా విజయ్ కెరీర్ లో 68వ సినిమా అయితే దర్శకుడు వెంకట్ ప్రభుతో ఆల్రెడీ ఫిక్స్ కాగా చాలా మంది విజయ్ నటించే ఆఖరి చిత్రం ఇదే కావచ్చని అంటున్నారు. అయితే ఇప్పుడు ఓ క్రేజీ బజ్ ఇపుడు విజయ్ లైనప్ పై వినిపిస్తుంది. విజయ్ మరియు సెన్సేషనల్ దర్శకుడు శంకర్ అయితే మరో సారి రీయూనిట్ కాబోతున్నారని తమిళ సినీ వర్గాలు చెప్తున్నాయి. మరి విజయ్ కెరీర్ లో 69 లేదా 70వ సినిమాగా ఇది ఉండొచ్చని టాక్. అలాగే ఈ సినిమా అయితే భారీ పొలిటికల్ డ్రామాగా ఉండనుంది అని కోలీవుడ్ వర్గాలు చెప్తున్నాయి. మరి “స్నేహితుడు” సినిమా తర్వాత ఇన్నాళ్ళకి ఈ కాంబో మళ్ళీ సెట్ అయ్యేలా ఉంది. మరి ఈ సెన్సేషనల్ కాంబినేషన్ పై మరింత సమాచారం రావాల్సి ఉంది.

## బ్రో” బిజినెస్ పై లేటెస్ట్ అప్డేట్.!

యంగ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ లు ఫీమేల్ లీడ్ లో అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గెస్ట్ రోల్ లో నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే “బ్రో ది అవతార్”. మరి ఈ సినిమాపై ఇప్పుడు మంచి అంచనాలు నెలకొనగా ఈ చిత్రాన్ని దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అయితే టీజర్ తర్వాత మంచి హైప్ తెచ్చుకున్న ఈ సినిమా బిజినెస్ కూడా గట్టిగానే చేస్తుంది అని ఆ మధ్య వాజ్ వచ్చింది.అయితే ఇపుడు లేటెస్ట్ గా నైజాం హక్కులపై ఇంట్రెస్టింగ్ టాక్ తెలుస్తుంది. ఈ చిత్రాన్ని అయితే ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్స్ వారు సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తుంది. మరి ప్రస్తుత సమాచారంలో అయితే ఈ సినిమాకి 30 కోట్లు పైగానే పెట్టి హక్కులు కొనుగోలు చేసినట్టుగా తెలుస్తుంది. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## బ్రో నైజాం రైట్స్.. రిస్క్ తీసుకున్న మైత్రి!

పవన్ కళ్యాణ్ సాయి ధరమ్ తేజ్ హీరోలుగా కలిసి నటించిన మల్టీస్టారర్ మూవీ బ్రో జూలై 28న గ్రాండ్ గా విడుదల కాబోతోంది. పీపుల్స్ వీడియో ఫ్యాక్టరీ నిర్మాణంలో సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగానే ఉన్నాయి. అయితే ఇటీవల విడుదలైన సాంగ్ మాత్రం పెద్దగా ఆకట్టుకోలేదు. ఇప్పటివరకు సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ద్వారా అయితే అనుకున్నంత స్థాయిలో పాజిటివ్ అప్డేట్స్ ఏమీ పెరగలేదు.కేవలం కాంబినేషన్స్ అనే ట్యాగ్ ద్వారానే ఈ సినిమాకు మంచి డిమాండ్ అయితే ఏర్పడింది. తమిళంలో సక్సెస్ అయిన వినోదయ సీతం రీమేక్ రీమేక్ గా వస్తున్న ఈ సినిమాకు త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందించడం ద్వారా మార్కెట్లో కూడా డిమాండ్ గట్టిగానే ఉంది. అయితే బ్రో సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ బిజినెస్ అయితే దాదాపు 100 కోట్లకు పైగానే ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది.అయితే ముఖ్యంగా నైజాం రైట్స్ ఎవరు దక్కించుకుంటారో.. అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ చేతికి ఈ సినిమా నైజాం థియేటర్స్ వచ్చినట్లుగా తెలుస్తోంది.దిల్ రాజు అలాగే గీత ఆర్ట్స్ కూడా ఈ సినిమా రైట్స్ కోసం బాగానే పోటీ పడినప్పటికీ కూడా ఫైనల్ గా మైత్రి మూవీ మేకర్స్ 36 కోట్లకు ఈ సినిమా థియేటర్ హక్కులను సొంతం చేసుకుంది.తప్పకుండా ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ అందుకుంటుంది అని నమ్మకంతో ఉన్నారు. కానీ నైజం ఏరియాలో మాత్రం మైత్రి మూవీ మేకర్స్ భారీ స్థాయిలో రిస్కు తీసుకున్నట్లుగా కూడా అనిపిస్తోంది. నైజాంలో అయితే మెగా హీరోలకు మంచి మార్కెట్ ఉంది గతంలో భీమ్లా నాయక్ సినిమా కూడా పవన్ కళ్యాణ్ స్టామినాతో 30 కోట్లకు పైగానే కలెక్షన్స్ అందుకుంది.అయితే ఇప్పుడు ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ కంటే కూడా సాయి ధరమ్ తేజ్ ఎక్కువగా కనిపించబోతున్నాడు. కాబట్టి టాక్ మాత్రం హై లెవెల్ లో ఉంటేనే సినిమాకు మంచి కలెక్షన్స్ వస్తాయి. ఇక డిమాండ్ ఉంది కాబట్టి మైత్రి కూడా రిస్కు తీసుకోక తప్పలేదు. ఇక ఫైనల్ గా సినిమాకు ఇంకాస్త ప్రమోషన్స్ పెంచాల్సిన అవసరమైతే ఉంది. మరి విడుదల తర్వాత ఈ సినిమాకు ఎలాంటి టాక్ వస్తుందో చూడాలి.




## సెంటిమెంటుతో పాన్ ఇండియా..

# అయ్యే పనేనా నాని?




నేచురల్ స్టార్ నాని దసరా సినిమాతో బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 100 కోట్ల కలెక్షన్స్ అందుకున్నాడు. అయితే ఈ సినిమా పాన్ ఇండియా రేంజ్ లోనే విడుదలైనప్పటికీ తెలుగులో తప్పితే మిగతా భాషల్లో పెద్దగా కలెక్షన్స్ ఏమీ అందుకోలేదు. ముఖ్యంగా నార్త్ లో మంచి పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తుందని అనుకున్నారు. కానీ అక్కడ కూడా సినిమాకు పెద్దగా రెస్పాన్స్ అయితే రాలేదు. ఇక తమిళ్ మలయాళం లో కూడా రెండు మూడు రోజులకే సినిమా సైలెంట్ అయిపోయింది.అయితే అంతా భారీ మాస్ యాక్షన్ సినిమాతో పాన్ ఇండియా ప్లాన్ వర్కౌట్ కాలేదు. అలాంటిది ఇప్పుడు నాని సెంటిమెంట్ ఎమోషనల్ సీన్స్ తో పాన్ ఇండియా మార్కెట్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. తన 30వ సినిమా ఫాదర్ డాటర్ సెంటిమెంట్తో రాంబోతున్న విషయాన్ని తెలిసిందే. ఈ సినిమాలో మృణాల్ ఠాగూర్ హీరోయిన్ నటిస్తోంది.ఇక కంప్లీట్ గా ఇది ఒక మంచి ఎమోషనల్ రైడ్ గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా తరహాలో తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో రేపు ఫస్ట్ గ్లింప్స్ ఇవ్వనున్నట్లు ఒక అప్డేట్ ఇచ్చారు. అయితే సినిమా కంటెంట్ తెలుగులో క్లిక్ అయ్యే ఛాన్స్ ఉండవచ్చు కానీ ఈ తరహా సెంటిమెంట్తో ఫ్యాన్ ఇండియాలో సక్సెస్ కొట్టడం అనేది అంత సాధారణమైన విషయం కాదు.ఇటీవల కాలంలో ఫ్యాన్ ఇండియాలో సక్సెస్ అందుకున్న సినిమాల గ్రాఫ్ చూస్తే దాదాపు అన్ని కూడా మన యాక్షన్ అడ్వెంచర్ సినిమాలే.. బాహుబలి నుంచి కేజీఎఫ్ వరకు అలాగే పుష్ప ఆ రూట్లోనే సక్సెస్ అయ్యాయి. ఇక ఆ తరువాత కార్తికేయ 2 కాంతార విక్రాంత్ రోనా.. లాంటి మరో రేంజ్ సినిమాలు కూడా ఏదో ఒక ఆసక్తికరమైన ఎలిమెంట్తో జనాలను అట్రాక్ట్ చేశాయి.అయితే ఆ తరహాలో కాకుండా సెంటిమెంట్ తో వస్తే మాత్రం పాజిటివ్ ప్రశంసలు అందుతాయేమో గాని బాక్సాఫీస్ వద్ద మాత్రం కలెక్షన్స్ పెద్దగా రాకపోవచ్చు అయితే నాని దసరా సినిమాతో ఎంతో కొంత పాన్ ఇండియా మార్కెట్లో ప్రమోషన్ చేసిన అనుభవం అయితే ఉంది. ఇప్పుడు 31 వ సినిమా కోసం కూడా మళ్ళీ అదే తరహాలో ప్రమోషన్స్ చేస్తాడా లేదా అనేది చూడాలి. శౌర్యువ్ అనే కొత్త కొత్త దర్శకుడు తెరపైకి తీసుకు రాబోతున్న ఈ సినిమాకు హాలో డాడీ అనే టైటిల్ అనుకుంటున్నాట్లుగా తెలుస్తోంది. ఇక సినిమాను డిసెంబర్ లో విడుదల చేయాలని అనుకుంటున్నారు. మరి నాని ఫ్యాన్ ఇండియా ప్రణాళికలు ఏ విధంగా ఉంటాయో చూడాలి.

## ఇంట్రెస్టింగ్ గా “గాండీవధారి అర్జున” ప్రీ టీజర్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన రాబోయే చిత్రం గాండీవధారి అర్జునతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్కి ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు మేకర్స్ ఈరోజు ఉదయం ప్రీ టీజర్ను విడుదల చేశారు. ప్రీ టీజర్ సినిమా ఎలా ఉండబోతుందనే దానిపై క్లారిటీ ఇచ్చింది. ప్రీ టీజర్ యాక్షన్ సీక్వెన్సులు, షూట్ అవుట్లు మరియు చేజ్ సీక్వెన్స్లతో నిండి ఉంది. ప్రవీణ్ సత్తారు మునుపెన్నడూ లేని విధంగా మెగా ప్రిన్స్ని ప్రెజెంట్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పుడు టీజర్ పై అంచనాలు పెరిగాయి, ఇది త్వరలో విడుదల కానుంది. ఈ యాక్షన్ డ్రామాలో ఏజెంట్ ఫేమ్ సాక్షి వైద్య కథానాయిక గా నటిస్తుండగా, ప్రొడక్షన్ పార్ట్ పూర్తయింది. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్పై బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా ఆగస్ట్ 25, 2023న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## మలయాళం లో కూడా మైత్రి గేమ్ మొదలైంది

టాలీవుడ్ లో అతి పెద్ద నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్. ఈ సంస్థ టాలీవుడ్ లో చాలా మంది స్టార్ హీరోల తో బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించింది. కాగా ఈ సంస్థ తెలుగు లోనే కాకుండా ఇతర భాషా సినిమాల ను నిర్మించేందుకు మొగ్గు చూపుతోంది. ప్రస్తుతం మలయాళంలో ఒక సినిమా ని చేస్తోంది ఈ సంస్థ. మలయాళ నటుడు టోవినో థామస్తో “నడికర్ తిలగం’’ అనే మూవీ ని నిర్మిస్తున్నారు మైత్రీ మూవీ మేకర్స్.కాగా ఆ సినిమా కి సంబందించిన ఫస్ట్ లుక్ ని ఇటీవల విడుదల చేయగా విపరీతంగా ఆకట్టుకుంది. కాగా ఈ మూవీ కి లాల్ జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ




చిత్రానికి నవీన్ యెర్నేని వై రవిశంకర్ అల్లన్ ఆంటోని అనూప్ వేణుగోపాల్ నిర్మాతలు గా వ్యవహరిస్తున్నారు.కాగా నడికర్ తిలకం ముహూర్తం వేడుక తాజాగా ఘనంగా నిర్వహించారు. కాగా నేటి నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నారు. షూటింగ్ కొచి లో జరుగుతుంది. దాదాపు 120 రోజుల పాటు ఈ మూవీ ని వివిధ లొకేషన్స్ లో చిత్రీకరించనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. టోవినో థామస్ సూపర్ స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ మూవీ ఆయన కెరీర్ లో మంచి హిట్ మారుతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మూవీ లో కథానాయికగా భావన నటించనుంది.కాగా టోవినో థామస్ ఇటీవల 2018 సినిమా తో ఆకట్టుకున్నాడు. ఈ మూవీ తెలుగులో విడుదల చేయగా ఇక్కడి ప్రేక్షకుల ను కూడా విపరీతంగా ఆకట్టుకుంది.

2018 లో కేరళ లో సంభవించిన వరదల పై ఈ సినిమా తెరకెక్కించగా చాలా ఎమోషనల్ గా సాగింది.ఇక హీరోయిన్ భావన విషయానికి వస్తే ఒకప్పుడు ఆమె తెలుగు లో రెండు మూడు సినిమాల్లో నటించారు. గోపీ చంద్ ఒంటరి శ్రీకాంత్ మహాత్మాలో మెరిశారు. అయితే ఆ సినిమాలు పెద్దగా ఆకట్టుకోకపోవడంతో ఆమె తెలుగు స్క్రీన్ కి దూరమయ్యారు. ఇతర భాషల్లో మాత్రం వరస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.